

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# శ్రీశ్రీశ్రీ సవారమ్మ,మారెమ్మ కర్రెమ్మ దేవర జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి మే 16 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గంలో ధరూర్ మండలంలోని గ్రామంలో నీలహళ్ళీ గ్రామంలో శ్రీశ్రీశ్రీ సవరమ్మ మారెమ్మ కర్రెమ్మ దేవర సందర్భంగా దేవాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందడం జరిగింది.ఎమ్మెల్యే కి నాయకులు,కార్యకర్తలు శాలువా కప్పి పుష్ప గుచ్ఛం సన్మానం సత్కరించారు.ఎమ్మెల్యే నాయకులుతో కలిసి భోజనం చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ దేవర గ్రామంలో పండగ వాతావరణం నెలకొల్పడం జరిగింది ఇలాగే గ్రామంలో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా అన్ని కార్యక్రమాలు చేయాలి గ్రామం అబివృద్ధి చెందాలంటే గ్రామంలో ప్రతి ఒక్కరు ఐక్యతగా ఉంటే అప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుంది ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడు,మాజీ ఆలయం కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు హనుమంతు నాయుడు శ్రీనివాస్ రెడ్డి,వెంకటన్న గౌడ్,కృష్ణ,అంజ సాగర్ ,వీరారెడ్డి,హనుమంతు ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

# రైతుపై బిఆర్ఎస్ మొసలి కన్నీరు..

**2023 జులైలో బ్యాంకర్లు 20 లక్షల మంది రైతులను డిఫాల్టర్లు జాబితాలో చేర్చిన ఘనత బిఆర్ఎస్‌ది**

**గత ప్రభుత్వం పంటలు నీట మునిగితే పైసా కూడా ఇవ్వలే**

**మండ్ల దేవన్న నాయుడు మలిదశ ఉద్యమకారుడు, కాంగ్రెస్ నాయకులు**




**వనపర్తి ప్రతినిధి మే 16 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఐదు నెలలోనే ఇంత అన్యాయము అంటూ రైతు పై మోసలి కన్నీరు మొదలేట్టేశారు. కెసిఆర్ హరీష్ రావు, నిరంజన్ రెడ్డి, గత ప్రభుత్వం హయంలోనే రైతులందరికి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి ఉంటే బాగుండేది ఇప్పుడు రుణమాఫీ చేస్తానని చెయ్యకుండా 2023 జులైలో బ్యాంకర్లు 20 లక్షల మంది రైతులను డిఫార్డర్లు జాబితాలో చేర్చిన ఘనత బిఆర్ఎస్‌కే దక్కింది. రైతు పై మొసలి కన్నీళ్లు కారుస్తూ వనపర్తి జిల్లాలో అంబేద్కర్ చౌరస్తాలో ధర్నాలంటున్నారని మలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు విలేకరులకు తెలిపారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని గత బిఆర్ఎస్ పార్టీ లీడర్లు అనేక వేదికలపై చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రైతు బంధు లాంటి విప్లవాత్మక పథకం తీసుకొచ్చామని, అలాంటి పథకం దేశంలో ఎక్కడా లేదని ఇప్పటికి చెబుతున్నారు. అయితే అసలు విషయం ఏమిటంటే ఒక్క రైతు బంధు మినహా వ్యవసాయానికి సంబంధించిన మిగిలిన అన్ని పథకాలు, సబ్సిడీలను ప్రభుత్వం అనధికారికంగా ఆపేసింది. వనపర్తి పట్టణంలో 2021 లో నల్లచెరువు ఈదుల చెరువు కింద ఉన్న పంట వర్షాలు బాగా వానలు పడి మునిగినా వ్యవసాయ అధికారులు చూసి వెళ్లారు. తప్ప పంట నష్టం పైసా కూడా ఇవ్వలేదు. రైతులు పంట నష్టపోతే సర్కారు వానాకాలం లక్షల ఎకరాల్లో పంటలు నీటమునిగితే పైసా కూడా ఇయ్యని గత బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం నష్టం అంచనాలు కూడా తయారు చేయడం లేదు. ఒక్క రైతు బంధు మాత్రమే ఇచ్చి తమది రైతు ప్రభుత్వం అనడం సమంజసం కాదు. గత వానాకాలంలో కాగా 2021 అక్టోబర్, నవంబర్ నెలల్లో కురిసిన వర్షాలకు పంటలు భారీగా దెబ్బతిన్నాయి. పంట ఎందుకు పనికిరాకుండా పోయిన ప్రభుత్వం పైసా పరిహారం ఇయ్యలేదు. అని అన్నారు.

# ఆటో అదుపుతప్పి బోల్తా..

# పంది మంది కూలీలకు గాయాలు..

**బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే**



**అయిజ మే 16 ప్రభాతవార్త :** పట్టణ పరిధిలోని కట్ట కింద తిమ్మప్ప స్వామి ఆలయ సమీపంలో సుమారు 30 మంది కూలీలతో వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడ్డ సంఘటన గురువారం జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు పదిమందికి తీవ్ర గాయాలు కాగా వారిని స్థానిక హస్పిటల్ కు తరలించారు. ఇందులో ఇద్దరు కూలీలు విషమంగా ఉండడంతో కర్నూలుకు తరలించారు. విషయం తెలుసుకున్న అలంపూరు ఎమ్మెల్యే విజయుడు కర్నూల్‌లోని ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. అలాగే నిబంధనలు అతిక్రమించి కొందరు ఆటో డ్రైవర్లు సామర్థ్యానికి మించే కూలీలను ఆటోలో ఎక్కించుకోని ఈ ప్రమాదాలు గురవుతున్నారని ఈ ఘటన ద్వారా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆరోపించారు.



బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే విజయుడు

# బిఆర్ఎస్ శ్రేణుల నిరసన..

**అధినేత కెసిఆర్ పిలుపు మేరకు ఉమ్మడి జిల్లాలో ఆందోళన**

**100% వడ్లు కొనాలని, క్వింటాలుకు రూ.500బోనస్ ఇవ్వాలని డిమాండ్**

**అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ధర్నా**

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 16 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా తెలంగాణ కూడలిలో భారత రాష్ట్ర సమితి నాయకులు ఆందోళన నిర్వహించారు. బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాకముందు ఒక మాట, వచ్చిన తరువాత ఒకమాట మాట్లాడుతున్నారన్నారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం మాట తప్పిందని, ఎన్నికల ముందు ప్రతి క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం ద్వారా తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి వంచించిందన్నారు. రైతులకు కరెంటు సరిగ్గా ఇవ్వక సాగునీరు లేక పంటలు ఎండినయ్, అంతో ఇంతో చేతికి వచ్చిన పంట కూడా కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కల్లాల వద్దకి పోయి పంట కొనుగోలు చేసే వాళ్ళం. ఇవాళ రైతులు మార్కెట్‌కి ధాన్యం తీసుకువచ్చినా కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి, రైతులకు న్యాయం చేసే వరకు రైతుల పక్షాన పోరాటం చేస్తామని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, ముడా మాజీ ఛైర్మన్ వెంకన్న, మున్సిపల్ మాజీ ఛైర్మన్ నర్సింహులు, డిసిసిబి చైర్మన్ వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు దేవేందర్‌రెడ్డి, హన్వాడ మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు నరెందర్, గణేష్, గిరిధర్‌రెడ్డి, అహ్మదుద్దిన్, రాజేశ్వర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, జంబులయ్య, కొండ లక్ష్మయ్య, గోపాల్ యాదవ్, చెన్నయ్య, లావణ్య, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.





మహబూబ్‌నగర్‌లో నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ శ్రేణులు

# కార్యాలయాల్లో ఉండరు..

# ఫోన్లకు స్పందించరు..!



- పత్తాలేని ఫుడ్ సేఫ్టీ అధికారులు
- ఎందెందు చూసినా అందందు కలదు..కల్తీకి కాదేదీ అనర్హం
- నాణ్యతా ప్రమాణాలు పాటించని రెస్టారెంట్లు..హోటళ్లు..
- లైసెన్సుల రెన్యువల్ నామమాత్రమే..
- తూతూ మంత్రంగా మహబూబ్‌నగర్ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు
- ప్రజల ప్రాణాలతో వ్యాపారులు చెలగాటం
- స్పందించని అధికార యంత్రాంగం



**ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు పత్తాలేరు.. హోటళ్లు, రెస్టారెంట్లలో కనీస ప్రమాణాలు లేకుండా యాజమానులు వ్యాపారం చేస్తున్నా కనీసం పట్టించుకోవడం లేదు. నిత్యం తనిఖీ పేరుతో కార్యాలయాల్లో కానరారు..ఎవరైనా ఒక అడుగు ముందుకేసి ఫిర్యాదు చేసినా స్పందించరు..ఫోన్లు లిఫ్ట్ చేయరు.. ఇదీ మహబూబ్‌నగర్ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారుల తీరు, బేకరీల్లో నెలల తరబడి కేకులు అలాగే విక్రయిస్తున్నా, హోటళ్లు, దాబాల్లో రోజుల తరబడి నాన్‌వెజ్ ఐటమ్స్ వేడి చేసి వడ్డిస్తున్నా వారికి పట్టదు.. లైసెన్సులు లేకున్నా దర్జాగా వ్యాపారాలు చేసుకుంటున్నా, ఫుడ్ లైసెన్సు రెన్యువల్ చేయకున్నా తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.**

*- మహబూబ్‌నగర్ బ్యూరో, మే 16, ప్రభాతవార్త*

ఉమ్మడి జిల్లాలోని కొందరు హోటళ్ల యజమానులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. తినే పదార్థాలు రుచిగా ఉండడమే కాదు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం కూడా అంతే ముఖ్యం. కానీ కొన్ని చోట్ల పరిశుభ్రతను గాలికొదిలేస్తున్నారు. రోడ్డు పక్క బండ్లు, చిన్న హోటళ్లే కాదు..పెద్ద పేరున్న హోటళ్లలో కూడా శుభ్రత, ఆహారా పదార్థాల నాణ్యత దారుణంగా ఉంటుంది. పరిశుభ్రత, నాణ్యత లేకుండా హోటళ్లు నిర్వహిస్తున్నా ఫుడ్ సేఫ్టీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. హోటళ్ల లైసెన్స్‌కు సంబంధించి హోటల్ యాజమాన్యాన్ని ప్రశ్నించడంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు విఫలమయ్యారనే చెప్పవచ్చు. చాలా వరకు హోటళ్లు, రెస్టారెంట్లు కాలం చెల్లిన లైసెన్స్‌లు చూపిస్తూ పబ్బం గడుపుతున్నారు. ఏమైనా సమస్య ఉన్న ఎవరికి చెప్పాలో దిక్కుతోచని స్థితిలో ప్రజలు ఉండిపోతున్నారు. ప్రధానంగా పెబ్బేరు వెళ్లే రహదారి గుంట, మారెమ్మకుంట దగ్గర, వైన్‌షాప్ పక్కన నిప్పులపై కాల్చిన కూర అనే పేరు మీద కొందరు వ్యక్తులు డబ్బు లక్ష్యంగా అడ్డమైన మసాలాలు, రంగులు కలుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. రహదారి గుండా ఉండే హోటల్లో ఎటువంటి నిలవ పదార్థాలు ఫ్రిడ్జ్‌లో ఉండాలి కిచెన్ అంతా ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, ఫ్రిజ్‌లో ఎటువంటి నాన్ వెజ్ వంటకాలు వెజిటేరియన్ వంటకాలు నిలవ ఉంచకుండా ఉండాలని, అదేవిధంగా ఆయిల్ విషయంలో కూడా జాగ్రత్తలు చేపట్టాలనే అవగాహన కల్పించకపోవడంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఇదే అదునుగా హోటల్ యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

**రుచికే ప్రాధాన్యం..**

మనం తింటున్న ఆహారంలో ఇష్టారీతిగా రంగులు కలుపుతున్నారనే విషయం ఎంత మందికి తెలుసు. కేవలం రుచికే ప్రాధాన్యత ఇస్తూ లొట్టలేసుకుంటూ తినడం కాదు..దాని వెనకాల ఎంత అనారోగ్యం ఉందో కూడా గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన ప్రాణాలతో వ్యాపారులు చెలగాటం ఆడుతున్నారా ప్రజలకు ఎన్నిసార్లు సమస్యలు ఎదురైనా గానీ ఎవరికి చెప్పాలో తెలియక ఆయోమయంలో ఉండిపోతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులపై ఫుడ్ సేఫ్టీ అధికారుల తీరు మారడం లేదు.

**లైసెన్సుల రెన్యువల్ లేకుండానే..**

ఉమ్మడి జిల్లాలో వేలాదిగా హోటళ్లు, రెస్టారెంట్లు కొత్త కొత్తగా ఏర్పాటు చేస్తున్నారు. నియమ, నిబంధనలు, జాగ్రత్తలు, లైసెన్సులు కూడా లేకుండా హోటళ్లు, స్ట్రీట్ ఫుడ్ సెంటర్లను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇటీవల జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించిన దాఖలాలు ఎక్కడా లేవు. రోడ్ సైడ్ ఫుడ్ తినే వారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతున్నది. ఆహారాన్ని తిన్న తర్వాత అక్కడ ఏదైనా సమస్య ఉంటే ఎవరికి చెప్పాలి తెలియక హోటల్ యజమానల పై చివాకులు పెట్టి వెళ్ళిపోతుంటారు కచ్చితంగా ఉన్నత స్థాయి ఫుడ్ సేఫ్టీ అధికారుల నెంబర్ ఉండి ఉంటే ఫిర్యాదు చేసి వెళుతున్న పరిస్థితులు కూడా వనపర్తి జిల్లాలో కనిపిస్తుడే, జిల్లాలోనే పేరుగాంచిన హోటళ్ల పేర్లతో పాచిపోయిన కూరలు పెడుతున్నారు, పెబ్బేరు వెళ్లేదారి గుంట,కొత్తకోట రోడ్డు,గోపాల్‌పేట్ రోడ్డు నుండి వెళ్లే దారిలో హోటల్లో,రెస్టారెంట్లు డబ్బు లక్ష్యంగా అడ్డమైన మసాలలు ,రంగులు కలుపుతూ ప్రజల యొక్క ప్రాణలతో చెలగాటం ఆడుతున్నారు.ఇలాంటిప్రాంతాల్లో కనీసం కన్ను ఎత్తని ఫుడ్ సేఫ్టి అధికారులు యొక్క అలసత్వం నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుంది గతంలో అయినా కనీసం ఫుడ్ సేఫ్టి అధికారులు అరకోరగా చెక్ చేసేవారు.కనీసం ఇప్పుడైనా రంగ ప్రవేశం చేసి వాటి నుండి కాపాడుతారు అని ప్రజలు వాబోతున్నారు.

**తూతూ మంత్రంగా తనిఖీలు..**

మహబూబ్‌నగర్, గద్వాల, నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాల మీదుగా జాతీయ రహదారులు వెళ్తున్నాయి. దారి పొడవునా నేషనల్ హైవేపై రెస్టారెంట్లు, హోటళ్లు చాలా ఉన్నా అధికారులు తనిఖీలు నిర్వహించని కారణంగా నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తున్నది. జాతీయ రహదారిపై హోటల్ ఉన్న నేపథ్యంలో అన్ని గదులలో ఫుడ్ సేఫ్టీ అధికారులు వంటకాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రధానంగా హోటల్లో మాత్రం రంగులు కలిసి ఆహర పదార్థాలను తయారు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రంగులు కలిపిన ఆహారం తీసుకోవడంతో ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి రంగులతో తయారుచేసిన వంట పదార్థాలను ల్యాబ్ కు పంపించి పరీక్షలునిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అయితే అధికారులు శాంపిళ్లు సేకరించి ల్యాబ్ పంపించి రిపోర్టు వచ్చినా కూడా తూతూమంత్రంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తున్నది.



**అధికారులు ఎక్కడా..తనిఖీలు ఎక్కడా..**

మహబూబ్‌నగర్ జిల్లా నూతన కలెక్టరేట్ కార్యాలయంలోని ఆహార తనిఖీ అధికారి కార్యాలయానికి వార్త ప్రతినిధి పలుమార్లు వెళ్లినా అధికారులు ఎవరు అందుబాటులో లేకపోవడం గమనార్హం. కార్యాలయం సిబ్బంది ఉన్నా 'సారు' లేరు అని చెప్పుకొచ్చారు. కార్యాలయంల ఖాళీ కుర్చీలే దర్శనమిస్తాయి. ఎవరైనా సామాన్య ప్రజలు ఎక్కడైన ఆహారం కల్తీపై నాణ్యతా ప్రమాణాలపై ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి అందుబాటులో ఉండడం లేదని, తనిఖీలు కూడా నామమాత్రంగా చేపడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారి ఎప్పుడు అందుబాటులో ఉండరని, ఖాళీ కుర్చీ దర్శనమిస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల విషయమై సామాన్య ప్రజల ఆహారం కల్తీ విషయమై చర్యలు తీసుకోవాలని సామాన్యులు కోరుతున్నారు.

## వచ్చే ఏడాది మంచి ఫలితాలు సాధించేందుకు

# కృషి చేయాలి:జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల ప్రతినిధి మే 16 ప్రభాతవార్త :** పదవ తరగతి ఫలితాల్లో జిల్లా వెనుకబడడానికి కారాణాలు తెలుసుకొని.వచ్చే విద్యా సంవత్సరంలోనైనా మెరుగైన ఉత్తీర్ణత శాతాన్ని సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ అధికారులను ఆదేశించారు.పదో తరగతి ఫలితాలు,వచ్చే విద్యా సంవత్సరం విద్యాశాఖ ప్రణాళిక అంశాలపై గురువారం ఐ డి ఓ సి కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.ఎస్ఎస్ ఫలిలాల్లో మన జిల్లా రాష్ట్రంలో చివరి నుంచి రెండో స్థానంలో నిలవడడం సరికాదని మంచి ఫలితాలు సాధించకపోవడానికి కారణమేంటని ప్రశ్నించారు.ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు స్పందిస్తూ జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం తగ్గుతోందని,కొన్ని పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత వెధిస్తోందన్నారు.పరీక్షలకు ముందు పదవ తరగతి విద్యార్థుల పై పర్యవేక్షణ చేసేందుకు కొంతమంది ప్రత్యేక అధికారులను నియమించినప్పటికి వారికి ఎక్కువ పాఠశాలలు అప్పగించడంతో కొంత సమస్య ఏర్పడిందన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ,ఈ విద్యా సంవత్సరంలో జూన్ నెలల్లోనే జిల్లా స్థాయి అధికారులను ప్రతి మండలంలో ఆయా పాఠశాలలకు ప్రత్యేక అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు అవసరమైతే ఎన్జీవోల సహకారం తీసుకోవాలని ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేయాలన్నారు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కానీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడానికి కారణం ఏమిటో విశ్లేషించాలని,సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకెళ్లాలన్నారు.బడి బయటి పిల్లలందరూ తప్పకుండా పాఠశాలల్లో చదువుకునేలా పోలీస్ శాఖ,బాలల సంరక్షణ విభాగం వారి సహకారం తీసుకోవాలన్నారు.ఇక నుంచి ప్రతి నెల ఆయా పాఠశాలల్లో విద్యార్థెల హాజరు శాతాన్ని క్రమం తప్పకుండా తమకు పంపించాలన్నారు.ప్రభుత్వ హాస్టల్‌లలో ఉండి చదువుకునే విద్యార్థుల పైనా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులను సకాలంలో అందజేయాలన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిని ఇందిర ,ఎస్సీ,బీసీ సంక్షేమ శాఖ అధికారిని శ్వేత ప్రియదర్శిని,జిల్లా పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసులు ,డిసిఈడి సెక్రటరీ ప్రతాపరెడ్డి,సెక్టోరియల్ అధికారులు హంపయ్య,ఎస్తేరు రాణి,ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.



విద్యాశాఖ అధికారులతో సమీక్ష చేస్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్

# దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్ జి రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 16, ప్రభాతవార్త:** ప్రజావాణి , సీఎం కార్యాలయం నుంచి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ జి రవినాయక్ ఆదేశించారు. గురువారం సమీకృత నూతన కలెక్టరేట్ కార్యాలయం, సీఎం కార్యాలయం, ధరణి పెండింగ్ దరఖాస్తులను మీ సేవా పెండింగ్ దరఖాస్తులను ఇసుక పెనాల్టీలకు సంబంధించి లేఅవుట్లఅనుమతికి సంబంధించిన తదితర అంశాలపై తాసిలానదర్లు,ఆర్డీవోలతో వెబెక్స్ సమావేశం ద్వారా సమీక్షించారు. ఇసుక అక్రమ రవాణ, అక్రమ మైనింగ్‌పై అధికారులు తనిఖీ చేసి పెనాల్టీలు విధించాలని సూచించారు. ధరణి పోర్టల్‌లో పెండింగ్ దరఖాస్తులను రెవెన్యు అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో రెవెన్యు అదరనపు కలెక్టర్ మోహనరావు,ఆర్డీవోలు, తాసిల్దార్లు పాల్గొన్నారు.




సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

# అకాల వర్షం ..

# అన్నదాతలు ఆగం..



తడిసిన వరిధాన్యం

**రాజాపూర్,మే 16 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల కేంద్రంలో వర్షానికి కొట్టుకుపో తున్న ధాన్యాన్ని ఎత్తుతున్న రైతు కుటుంబీకులు గురువారం రాజాపూర్ మండల కేంద్రంలో కురిసిన అకాల వర్షానికి రైతులు ఆగమవుతున్నారు. పాలమోని తిరుపతయ్య అనే రైతు యాసంగిలో మూడు ఎకరాల వరిసాగు చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చిందని ఎంతో సంతోషపడ్డాడు. దాదాపు 150 బస్తాల ధాన్యాన్ని మండల కేంద్రంలో ఆరబెట్టాడు. ధాన్యం ఆరితే అమ్ముదామని ఎన్నో కలలు కన్నాడు. అకాల వర్షానికి ధాన్యం మొత్తం తడిసి ముద్దయిందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుతున్నారు.

## రాయబరేలి బయలు దేరిన జడ్పిచైర్మన్ సరిత..

**గద్వాల ప్రతినిధి మే 16 ప్రభాతవార్త :** రాయబరేలి పార్లమెంట్ నియోజకవర్గ రాహూల్ గాంధీకి ప్రచారం నిర్వహించేందుకు జడ్పిచైర్మన్ సరిత గురువారం రాయబరేలి బయలుదేరి వెళ్లారు గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్యలు భావి భారత ప్రధాని రాహూల్ గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న రాయబరేలి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికల



ప్రచారానికి గురువారం ఉదయం శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుంచి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టరు మల్లు రవి,అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ,నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి,వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి,గద్వాల జడ్పీచైర్మన్ సరిత తిరుపతయ్య,నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి ,నాగర్‌కర్నూలు జిల్లా ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ గిరి వర్ధన్ గౌడ్ బయలుదేరడం జరిగింది.

## వడ్లకు 500 బోనస్ ఇచ్చే విధంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలి

**మల్దకల్ మే 16 ప్రభాతవార్త :**మల్దకల్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు పిలుపు మేరకు గురువారం మల్దకల్ మండల ఎమ్మార్వో ఆఫీస్‌లో వడ్లకు 500 బోనస్ ఇచ్చే విధంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని ఆ రోజు టిఆర్ఎస్ అభ్యర్థులు మండల పార్టీ అద్యక్షులు వెంకటన్న ఆధ్వర్యంలో రిఫండేషన్ పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్ర



మంలో ఎంపిటిసి లక్ష్మన్న మాజీ సర్పంచ్ నరేందరు ఎంపిటిసి మహేష్ మధు నారాయణ మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి పరశురాములు తిమ్మరాజు మాజీ మెంబర్ గోకారి మాజీ మెంబర్ నరసింహులు,టిఆర్ఎస్ కార్యకర్తలు బాచి గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## పామపురంలో యువకులకు క్రికెట్ కిట్లు అందజేత

**కొత్తకోట మే 16 ప్రభాతవార్త :**కొత్తకోట మండలంలోని నాటవెల్లి,పామాపురం గ్రామంలోని యువకులకు కొత్తకోట మండల బిజెపి నాయకులు రాజమౌళి ముదిరాజ్ క్రికెట్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ యువకులు క్రీడాలో రానించాలని కోరారు . క్రీడాలతో పాటు చదువులు కూడా చాలా అవసరమని మంచి చదువులు చదివి గ్రామాలకు పేరు తీసుకురావాలని కోరారు .



ప్రస్తుతం యువకులు మద్యానికి బానిసలుగా మారి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని మీరు కూడా అలాంటి అలవాట్లు చేసుకోకుండా చదువు పై శ్రద్ధ ఉంచాలని కోరారు . యువకులు అందరికి ఆదర్శంగా నిలవాలని సామజిక సేవలో పాలుపంచుకోవాలని సూచించారు .మంచి చేయడంలో యువకులు ముందుండాలని కోరారు . చదువులో క్రీడలో ఏ అవసరం వచ్చిన నా వంతు సహకారం మీకు ఏప్పుడు ఉంటుందని చేప్పారు . ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు .

## ఎల్ఓసి లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి మే 16 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలం పరిధిలోని చాగదోన గ్రామానికి చెందిన కమ్మరి చిన్న ఉరుకుంద తండ్రి బతుకన్న కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 1లక్ష 10వేలు రూపాయాలు ఎల్ ఓ సి లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు



అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రాంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయుడు, వీరేష్ , నజీర్, రాధాకృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, పూడురు చిన్నయ్య, బతుకన్న, శేషన్న, రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహం శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి...

**గద్వాల ప్రతినిధి మే 16 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం పరిధిలోని ధరూర్ ,ర్యాలంపాడు గ్రామాలలో జరిగిన వివాహం వేడుకలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడు,వైస్ ఎంపీపీ వీరన్న ,ఎంపీటీసీ దౌలన్న ,మల్దకల్ మండలం పార్టీ అధ్యక్షులు వెంకటన్న,మాజీ



సర్పంచ్ యాకోబ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటరామిరెడ్డి,హనుమంతు నాయుడు, శ్రీనివాస్ రెడ్డి, డి.బై రామన్న,భాస్కర్ ,నరేందర్,మల్లికార్జున్ రెడ్డి,మధు నాయకి, ప్రభాకర్,తిమ్మరాజు,బద్రి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు...

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి



**కల్వకుర్తి, మే 16 ప్రభాతవార్త:** పదేళ్ల పాలనలో ధాన్యం తడిస్తే కొనుగోలు చేసే దిక్కులేదు, అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లితే పైసా చేయని బీఆర్ఎస్ పార్టీ మాజీ సీఎం కేసీఆర్ నేడు రైతు సమస్యలపై మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో మిర్చికి ధర అడిగినందుకు గిరిజన రైతులకు బేడీలు, వరంగల్‌లో పత్తి రైతుల ఆత్మహత్యల గోస కనబడలేదా అని ఆయన ప్రశ్నించారు. ఎన్‌సీఆర్‌బీ నివేధిక ప్రకారం 8వేలకు పైచిలుకు రైతులు మృతి చెందితే వారిని పట్టించుకోకుండా వారి కుటుంబాలను చిన్నాభిన్నం చేసిందని ఆయన దుయ్యబట్టారు. ఎరువులు ఫ్రీ అని మోసం చేసి రైతులకు మొండి చేయి చూపిన విషయాన్ని మరిచిపోలేదని ఆయన గుర్తు చేశారు. 2018లో ఎన్నికల మెనిఫెస్టెలో రూ.1లక్ష రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి 2023 ఎన్నికల వరకు దాని ఊసేత్తకుండా రైతులను మోసం చేశారన్నారు. రైతుల పాలిట శాపంగా మారి నేడు రైతులకు మద్దతిస్తామని బీఆర్ఎస్ ప్రగల్భాలు పలుకడం ఎంత వరకు సమంజసమన్నారు. 100 రోజుల పాలనలో కాంగ్రెస్ పార్టీ రైతులకు రైతు భరోసా క్రింద రూ.7500 కోట్లు మంజూరు చేసిందని, ఆగస్టు 15 లోపు రైతుకు రూ.2లక్షల రుణమాఫీ కార్యచరణ ప్రకటన, వచ్చే పంట నుంచి క్వింటాల్‌కు రూ.500లు బోనస్‌తో పాటు అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతుకు ఎకరాకు రూ.10వేల పరిహారం, పంటల భీమాకు శ్రీకారాన్ని ప్రజా ప్రభుత్వం చుట్టిందన్నారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న పాలనకు మద్దతు తెలుపుకుండా బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధికి అడ్డు పడుతున్నారని, ఇలాంటి నీతిమాలిన చర్యలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.

# డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

**వనపర్తి ప్రతినిధి మే 16 ప్రభాతవార్త:** డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయచంద్ర మోహన్ అన్నారు. గురువారం జాతీయ డెంగ్యూ నివారణ దినం సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి దరి చేరకుండా ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తాలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో ఎలాంటి నీరు నిల్వ గానీ, కొబ్బరి చిప్పలు గానీ, పాత టైర్లు గాని లేకుండా చూసుకోవాలని సూచించారు. కూలర్లు వాడే వారు ఎప్పటికప్పుడు అందులో నీటిని మారుస్తూ శుభ్రపరుచుకోవాలని చెప్పారు. పగటి పూట కుట్టే దోమల వల్ల డెంగ్యూ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుందని జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ప్రమాదం ఉండదని తెలిపారు. ఎవరికైనా జ్వరం వస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా ఆసుపత్రికి వెళ్ళి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్య

 

జెండా ఊపిర్యాలీ ప్రారంభిస్తున్న డిఎంహెచ్‌ఓ డా.జయచంద్ర మోహన్

క్రమంలో జిల్లా వైద్యాధికారి డా.జయచంద్రమోహన్ ఊపి ప్రారంభించారు. జిల్లా ఉపవైద్యాధికారి, డా.శ్రీనివాస్, డా.వంశీ, ఏఎంఓ కుమారస్వామి, సిహెచ్ఓ శ్రీనివాస్ జీ, మాస్ మీడియా అధికారి చంద్రయ్య, హెచ్ఈ మధు, బాలస్వామి, హెచ్ఇఓ ఇంద్రయ్య, హెచ్ఎస్ నరసింహారావు, మహేష్, రవీందర్ గౌడ్, ఏఎన్ఎం నర్సింగ్ కాలేజీ విద్యార్థులు , హెల్త్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే

**మక్తల్,మే 16 ప్రభాతవార్త :** వరి ధాన్యానికి క్వింటలుకు రూ. 500లు ప్రకటించాలని బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా, రాష్ట్ర రైతాంగానికి మద్దతుగా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తహసిల్దార్ కార్యాలయం దగ్గర నిరసన తెలిపారు. మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బేషరతుగా కాంగ్రెస్



తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం వరిధాన్యం మద్దతు ధరపై రూ. 500 బోనస్ చెల్లించి అన్ని రకాల వడ్లను కొనాలని డిమాండ్ చేశారు. తదనంతరం తహసిల్దార్‌కు మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో మక్తల్ మాజీ ఛైర్మన్లు నర్సింహగౌడ్, రాజేష్‌గౌడ్, మక్తల్ బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు జె. చిన్నహన్మంతు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గుప్తా, రాజుల ఆశిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు అన్వర్ హుసేన్, జగ్గాలి రాములు, మొగులప్ప, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బకాయి పడ్డ జీతాలు వెంటనే చెల్లించండి..

### తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ డిమాండు

**వనపర్తి ప్రతినిధి మే 16 ప్రభాతవార్త:** తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ వనపర్తి జిల్లా ఆసుపత్రి కార్మికులకు గత రెండు నెలలుగా వేతనాలు బకాయి ఉన్నాయని, 2022 ఆగస్టు నెల బకాయి పడ్డ జీతాలు వెంటనే చెల్లించాలని, వేతనాల పే స్లిప్స్ ఇవ్వాలని, పిఎఫ్ కటింగ్స్ సరిగా చేయడం లేదని ప్రభుత్వం చెల్లించాల్సిన 12 శాతం వాటా కూడా కార్మికుల జీతం నుంచే కట్ చేయడం సరైనది కాదని అన్నారు. 15600 రూపాయలు వేతనంలో పీఎఫ్ కటింగ్ పోను 12093 రూపాయలు రావాల్సి ఉంటే కేవలం 11500 మాత్రమే చెల్లిస్తున్నారని, ఈఎస్ఐ కార్డులు నేటికి లేవని ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని, ఇంకా చాలా మందికి గుర్తింపు కార్డులు లేవని గుర్తింపు



వనపర్తి జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్‌కి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

కార్డులు ఇవ్వాలని డిమాండు చేశారు. ప్రభుత్వం ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, స్వీపర్సు, పేషెంట్‌కేర్, ఎలక్ట్రిసిటీ, సెక్యూరిటీ గార్డులు తదితర కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఆలోపు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన వేతనం 15600 టేక్ హోమ్ శాలరీ 12093 రూపాయలు ఇప్పించాలని, చెల్లించని కాంట్రాక్టు కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ప్రతి నెల ఒకటో తేదిన వేతనాలు చెల్లించాలని, పాత కార్మికులను తొలగించి వివిధ శాఖలతో కొత్తవారిని నియమించుకుంటున్నారు. ఇది సరైనది కాదని వాటిని ఆపాలని డిమాండు చేశారు. కాంట్రాక్టర్ల వేధింపులు అరికట్టాలన్నారు. ఐడి కార్డు , యూనిఫామ్, గ్లౌజులు, షూస్ ఇతర పరికరాలు సరిపడా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.లింగం శెట్టి, జిల్లా కార్యదర్శి ఎం.సాయిబాబు, జిల్లా కోశాధికారి జలాల్, జిల్లా ఉపాధ్యక్షులు వి.నరేందర్, నాయకులు భరత్, కళావతమ్మ, రమేశ్, రవి, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో బెస్ట్ అవెలబుల్ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తూ చేసుకోండి..

### జాల్లా అధికారిని శ్వేతా ప్రియదర్శిని

**గద్వాల ప్రతినిధి మే 16 ప్రభాతవార్త :** జిల్లాలో బెస్ట్ అవెలబుల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిణి శ్వేత ప్రియదర్శిని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2024-25 సంవత్సరానికి బెస్ట్ అవెలబుల్ స్కూల్స్ పథకం కింద డే స్కాలర్స్,రెసిడెన్షియల్ పాఠశాలల్లో 1వ తరగతిలో డే స్కాలర్స్‌గా ప్రవేశం కోసం 01-06-2018 నుంచి 30-05-2019 వరకు పుట్టిన,5వ తరగతి ప్రవేశానికి 4వ తరగతి బోనాఫైడ్ సర్టిఫికేట్ జత చేయాలన్నారు. జిల్లాకు మొత్తం 57 నాన్ రెసిడెన్సియల్ ,59 రెసిడెన్షియల్ సీట్లు కేటాయించడం జరిగింది అన్నారు. అభ్యర్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1.50 లక్షల లోపు గ్రామీణ ప్రాంతాల్లో రూ.2 లక్షల లోపు పట్టణ ప్రాంతాల వారికి ఉండాలన్నారు. కుల,ఆదాయ,రేషన్ కార్డు,2 పాస్ సైజ్ ఫోటోలు,ఆధార్ కార్డు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికేట్ ఉండాలని చెప్పారు. బాలుర బాలికల పాఠశాలలో ప్రవేశానికి ఫారాలు 18-05-2024 నుంచి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఉచితంగా పొందగలరు. దరఖాస్తులను పూర్తి చేసి స్వయంగా కార్యాలయంలో సమర్పించాలన్నారు. చివరి తేదీ 07-06-2024 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఇతర వివరాల కోసం 9603117181,7981067369 నెంబర్లను సంప్రదించగలరు.

## దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వకపోవడం అన్యాయం ..!

### ఎన్నికలు ముగిసిన వెంటనే కాంగ్రెస్ మోసం బట్టబయలు...!

**వనపర్తి టౌన్ మే 16 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మరో ధాన్యం కొనుగోలుపై బోనస్ మాట మార్చినందుకు నిరసనగా బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నందు రైతులకు మద్దతుగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. ఇప్పటికే రైతులకు రుణ మాఫీ,రైతు బంధు,భీమా వంటి పథకాలు ఇవ్వకుండా రైతులను హరిగోస పెడుతూ మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు ఎన్నికలకు ముందు ధాన్యం పై క్వింటాలుకు 500బోనస్ ఇస్తామని కేవలం సన్నా వడ్లకు మాత్రమే ఇస్తామని మెలిక పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ఎన్నికల ప్రతిగింజ మద్దతు ధరతో కొంటామని వరికి 500 బోనస్ మొక్క జొన్నలకు 330,చెరుకుకు 850,పప్పు



అంబేద్కర్ చౌరస్తాలో రైతులకు మద్దతుగా ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

దాన్యాలపై 300 నుండి 500 వరకు,పసుపు,మిర్చికి 800 బోనస్ ఇస్తామని చెప్పి పరిస్థితులపై అధ్యయనం చేయాలి అని కేవలం సన్నాలకే బోనస్ ఇస్తామనడం రైతులను నట్టేట ముంచడమే అని అన్నారు. ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయకపోగా రైతులపై కక్ష్య కట్టి వేదించడానికి బిఆర్ఎస్ ఖండిస్తుంది. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతిగింజ మద్దతు ధరతో కొని క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల మద్దతుతో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,ప్రధాన కార్యదర్శి ఆవుల రమేష్ ,మండల నాయకులు రఘువర్ధన్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,సేనాపతి కౌన్సిలర్స్ బండారు కృష్ణ ,నాగన్న యాదవ్,కంచె రవి,నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి,స్టార్,రహీమ్,డ్యానియల్,సర్యవంశం,గిరి,సయ్యద్,జమీల్,పునగంటి సురేష్,వడ్డేమాన్ రవి,నాగరాజు,శ్రావణ్ కుమార్ ,యుగేంధర్,రెడ్డి,జోహెబ్,గోర్ల బాలయ్య,జానంపేట,శ్రీను,చిట్యాల రాము,చందాపూర్ శ్యామ్,మందరాము,రామస్వామి,తోట శ్రీను,అరీఫ్,ఇంతియాజ్,అంజి నాయుడు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసి అధికారం చేపట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ...

### మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి.. అన్ని రకాల వడ్లకు 500 బోనస్ ఇవ్వాలి: ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాస్

 

ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు సుభాస్

**గద్వాల ప్రతినిధి మే 16 ప్రభాతవార్త :** రైతులకు గిట్టుబాటు దర కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో కు ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాస్ వినతిపత్రం అందజేశారు. గద్వాల జిల్లా వివిధ మండలాల్లో భాగంగా గద్వాల మండలంలోని రైతుల నిరసన కార్యక్రమానికి తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు,ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోమన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాస్,జడ్పీ వైస్ చైర్మన్ సరోజమ్మ రమేష్ నాయుడులు ఎమ్మార్వోని కలిసిన వినతిపత్రం అందజేశారు. వడ్లకు 500 బోనస్ ఇచ్చే విధంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేయాలని,అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వడ్లకు 500 బోనస్ ఇస్తా అని మాట చెప్పి ఇప్పుడు సన్న వడ్లను మాత్రమే పండించిన రైతులకి 500 రూపాయలు బోనస్ ఇస్తామని మాట చెప్పడం రైతులకు అన్యాయం చేయడమేనని అన్నారు. రాష్ట్రంలో 90 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారని తెలిసి కూడా సన్నని వడ్లకే బోనస్ ఇస్తామని చెప్పడం రైతుల పట్ల కపటి ప్రేమను తెలియజేస్తుందని తెలిపారు. త్వరగా ప్రభుత్వం దిగివచ్చి రైతులకు గిట్టుబాటు దరకు రైతుల వద్ద నుండి అన్ని రకాల వడ్లకు బోనస్‌ను త్వరగా బిఆర్ఎస్పార్టీ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాధాకృష్ణ రెడ్డి,నరేందర్ రెడ్డి,పూదూర్ చెన్నయ్య,సంఘాల జగదీష్ రెడ్డి,సంఘాల నర్సింహులు,నెమలికంటి సత్యం,పుదూర్ రఘు,మాజీ సర్పంచులు అశోక్ రెడ్డి,బాలకృష్ణ రెడ్డి,నర్సింహారెడ్డి,వామదేవుడు,బాలకృష్ణ రెడ్డి,లక్ష్మీకాంత రెడ్డి,శ్రీనివాసులు,రంజిత్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన నాబార్డు డీడీఎం మనోహర్ రెడ్డి...

**గద్వాల ప్రతినిధి మే 16 ప్రభాతవార్త :** జిల్లా ఇంచార్జి నాబార్డ్ డీడీఎం డి.మనోహర్ రెడ్డి గురువారం పదవి బాధ్యతలు స్వీక రించిన సందర్భంగా ,జిల్లా కలెక్టర్ బి.యం



సంతోష్ తో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వీరితో పాటు ఎల్ డి ఎం అయ్యప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వం తరుపున జిల్లాకు గ్రామీణ అభివృద్ధి,వ్యవసాయ అభివృద్ధి కోసం అధిక మొత్తంలో రుణాలు అందించాలని కోరారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

**ఉప్పునుంతల, మే 16 ప్రభాతవార్త :** రేపు శనివారం ఉప్పునుంతల మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి అరుణా నర్సింహారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు తెలిపారు. ఈ సమావేశం ఉదయం 10.30 గం.లకు నిర్వహిస్తున్న సమావేశానికి ముఖ్య అతిథులుగా అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, ఎంపి పోతుగంటి రాములు హాజరవుతున్నందున మండలంలోని ఎంపిటిసిలు, అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మే 16 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా షెడ్యూల్డు కులాల వసతి గృహాల్లో ఉండి చదువుకుంటూ 10వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులను గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ తన ఛాంబర్‌లో విద్యార్థులను అభినందించారు. ఇదే స్ఫూర్తిని ఇకముందు కొనసాగించి జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులను ఆశీస్సులు అందజేశారు. షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి నుషిత, ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కాలర్ షిప్ కోసం దరఖాస్తూ చేసుకోండి : జిల్లా అధికారి శ్రీనివాస్

**గద్వాల ప్రతినిధి మే 16 ప్రభాతవార్త :** గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన ఎస్టీ అభ్యర్థుల నుంచి నేషనల్ ఓవర్సీస్ స్కాలర్షిప్ స్కీం కోసం ఆన్లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి స్కాలర్షిప్ పొందాలనుకునే విద్యార్థులు ఆన్లైన్‌లో ఈ నెల 31 లోగా వెబ్‌సైట్‌లో దరఖాస్తుచేసుకోవాలన్నారు. మాస్టర్స్,పీహెచ్‌డీ రీసెర్చ్ ప్రోగ్రాం కోసం విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఈ ఉపకార వేతనాన్ని అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన ట్రస్ట్ చైర్మన్ సోమనాద్రి..

**ఇటిక్యాల మే 16 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాజశ్రీ గార్లపాడు గ్రామంలో హరిజన ఈదన్న,కురువ సుబ్బన్న అనే ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. విషయం తెలుసుకున్న కుండేరు గ్రామానికి చెందిన శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ చైర్మన్ పోతురాజు సోమనాద్రి గ్రామానికి వెళ్లి ఆ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపి బాధిత రెండు కుటుంబాలకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. వీరి వెంట సిరాజ్ మీర్జా నారాయణ,బీచుపల్లి,జాకీర్ పాషా,లక్ష్మన్న,హనుమంతు,మద్దిలేటి తదితరులు ఉన్నారు.

# అకాల వర్షం..

- ఉమ్మడి జిల్లాలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం
- కల్లాలు, మార్కెట్ యార్డుల్లో తడిసిన ధాన్యం
- అప్రమత్తం చేసిన రాష్ట్ర ప్రభుత్వం




**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 16, ప్రభాతవార్త :** ఉమ్మడి పాలమూ రు జిల్లాలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పలుచో ట్ల ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురియడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. గత నెలన్నర రోజులుగా ఉక్కపోతలు, ఎం డ తీవ్రతకు అల్లాడిన ప్రజలకు ఒక్కసారిగా ఉపశమనం లభించినట్లు అయ్యింది. ఈదురుగాలులకు పలుచోట్ల చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ అంతరాయం ఏర్పడింది. రోడ్లపై నీరు భారీగా చేరడంతో వాహనదా రులు కొంత ఇబ్బంది పడ్డారు. ఇదిలా ఉండగా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం వాసుదేవపూర్ గ్రామంలో గురువారం సాయంత్రం ఈదురుగాలులకు పిడుగుపడి ఇద్దరు మృతిచెందారు. భారీ వర్షానికి మార్కెట్లలోని, కల్లాల వద్ద, రోడ్లపై పోసు కున్న ధాన్యం నేలపాలైంది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్నిప్రభుత్వమే కొనుగోలుచేయాలని తమను ఆదుకో వాలని వేడుకుంటు న్నారు. ఈమేరకు నష్టం జరిగిందో శుక్రవారం అధికారులు అంచనా వేయను న్నారు. భారీ వర్షానికి ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం ప్రమత్తం చేసింది. ఈమేరకుసీఎం రేవంత్‌రెడ్డి అధికార యంత్రం గాన్ని అప్రమత్తంచేశారు. రానున్నరోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నదునా అలర్ట్‌గా ఉండాలని ఎక్కడా ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**భూత్పూర్, మే 16, ప్రభాతవార్త:** గురువారం మధ్యాహ్నం నుంచి భూత్పూర్‌లో ఎడతెరిపిలేని వర్షం కురిసింది. అంతవరకు తీవ్ర ఎండతాపంతో విసిగిన జనానికి మధ్యాహ్నం మూడు గంటల తర్వాత ఒక్కసారిగా మేఘావృతమై భారీ వర్షం కురిసింది. తీవ్ర ఎండలతో ఇబ్బంధులు పడిన జనం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి ఆనంద వాతావరణం నెలకొనడంతో ఉపశమనం పొందారనే చెప్పాలి. భారీ వర్షం కారణంగా పట్టణంలోని మహబూబ్‌నగర్ రోడ్ బస్టాండ్ కూడలిలో వర్షం నీరు నిలిచి ట్రిఫిక్ అంతరాయం కల్గింది. చౌరస్తాలోని సులభ్‌కాంప్లెక్స్ వద్ద చెట్టు విరిగి విద్యుత్ తీగలపై పడగా పట్టణంలో గంటల పాటు విద్యుత్ అంతరాయం కల్గింది. వార్డు కౌన్సిలర్ ఇతర గ్రామస్థులు సంబంధిత విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో స్పందించిన అధికారులు తీగలను తొలగించి విద్యుత్ అంతరాయాన్ని తొలగించారు. మొత్తానికి అనుకోని వర్షం కొంత ఇబ్బంధి కల్గించిన వాతావరణం చల్లబర్చిందని చెప్పవచ్చు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అధిష్టానం అండగా ఉంటుంది

**రాజాపూర్, మే 16 ప్రభాతవార్త:** కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు అధిష్టానం అండగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్ జుబ్లీహిల్స్‌లోని దస్పల్లా హోటల్‌లో కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ల సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి పార్టీకోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అన్ని రకాలుగా ఆదుకుంటూ అండగా నిలుస్తుందని కార్యకర్తలు ఎప్పుడు కూడా మనోధైర్యాన్ని కోల్పోకుండా పార్టీ కోసం పని చేయాలని గతంలో అసెంబ్లీ ఎన్నికలలో కష్టపడి పని చేసిన కార్యకర్తలు మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో కూడా అలాగే పని చేశారని రేపు జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో కూడా కష్టపడి పని చేయాలని కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు అధిష్టానం ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, ఏ సమస్య వచ్చినా నియోజకవర్గ ఎమ్మెల్యేకు తెలియజేయాలన్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారని రాజాపూర్ మండల కో ఆర్డినేటర్ శివకుమార్ తెలిపారు. మామూలు కార్యకర్తలుగా పనిచేసే మమ్మల్ని ఇప్పటివరకు ఏ సీఎం కలవలేదని మాపై ఇంత ప్రేమాభిమానాలు చూపించిన సీఎం రేవంత్‌రెడ్డికి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి, రాజాపూర్ మండల కో ఆర్టినేటర్ ఈద్గాన్‌పల్లి గ్రామస్తుడు శివకుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నిరంతరం రైతుల అభ్యున్నతికి కృషిచేస్తా

### పిఏసిఎస్ డైరెక్టర్ వి. రాజమహేందర్‌రెడ్డి



**తెల్కపల్లి, మే 16 ప్రభాతవార్త :** నిరంతరం రైతుల అభ్యున్నతికి వారి మేలుకు కృషి చేస్తానని సింగిల్ విండో డైరెక్టర్ వి. రాజమహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్బంగా వరి కొను గోలు కేంద్రంలో హమాలీల కొరత ఉందని రైతులు చెప్పడంతో వెంటనే వారికి ఫోన్ చేసి రప్పించి రైతుల వడ్ల కొనుగోలును ఎలాంటి విరామం లేకుం డా చేయించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి కొనుగోలు కేంద్రం లో వరి కొనుగోలు పనులు వేగవంతంగా చేసి రైతులకు ఇబ్బందులు కాకుండా చూడాలని కోరారు. అకాల వర్షాలు వస్తే వరిధాన్యం తడిసిపోయి రైతులు నష్టపోయే అవకాశం ఉందని సంబంధిత అధికారులు, సిబ్బంది వరి కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో సిసినరసింహ, విఓఎలు పరహాద్ బేగం, రైతులు వీరారెడ్డి, నిరంజన్‌రెడ్డి, తిరుపతయ్య, నరసింహారెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణకు పరిశీలన

**చిన్నంబావి, మే 16 ప్రభాతవార్త:** కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు ఆధునీకరణలో కొల్లాపూర్ మండల పరిధిలోని సింగోటం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, చిన్నంబావి మండల పరిధిలోని పెద్దదగడ, పెద్దమారు, పెంట్లవెల్లి మండల పరిధిలోని కొండూరు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలకు నిధులు మంజూరు చేసి ఆధునీకరించడానికి తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రిజూపల్లి కృష్ణారావుపిలుపు మేరకు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణలో భాగంగా గురువారం పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకై రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయా ప్రభుత్వ పాఠశాలలను ఉపాధ్యాయులతో కలిసి సమస్యలను తెలుసుకుంటూ ఆయా పాఠశాలలను సందర్శించడం జరిగింది. రత్నగిరి ఫౌండేషన్ ఇంఛార్జి కేతూరి ధర్మతేజ, సభ్యులుజగదీష్, శ్రీనివాస్, పాఠశాలఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హామీలను నిలబెట్టుకోవాలి

### జడ్చర్లలో బిఆర్ఎస్ శ్రేణుల నిరసన

**జడ్చర్ల, మే 16 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ జడ్చర్లలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో బిఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ధర్నానుద్దేశించి జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు రైతులు పండించిన పంటలకు ముఖ్యంగా వడ్ల కొనుగోలుపై క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తానని, ఈరోజు మాటమార్చి సన్న వడ్లకు మాత్రమే ఇస్తాంనంటున్నారని ఈ పద్ధతి సరైంది కాదన్నారు. రైతులు పండించిన 100% ధాన్యాన్ని కొనుగోలు చేయాలని క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, నాయకులు ఇమ్ము, శంకర్‌నాయక్, రాంమోహన్, నాగిరెడ్డి, శ్రీకాంత్, వీరేష్, ఉమాశంకర్, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకలు



టీజీ వెంకటేష్‌ను గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తిటౌన్, మే16 ప్రభాతవార్త:** మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య మహాసభ నాగర్‌కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో కర్నూల్‌లోని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ నివాసంలో ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్, శ్రీశైల మల్లిఖార్జున అన్నసత్ర చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, ఆర్యవైశ్య మహాసభ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణల ఆధ్వర్యంలో టీజీ వెంకటేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువా, గజమాలతో సత్కరించి అతని పేరిట ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేయించి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీమల్లిఖార్జునస్వామి ప్రతిమ గల చిత్రపటం ఉన్న మెమోం టోను బహుకరించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆర్య వైశ్య మహాసభ రాష్ట్రనాయకులు బలుస శ్రీరాములు, నాగర్‌కర్నూల్ ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, వెల్దండ ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులుతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.



శ్రీమల్లిఖార్జున స్వామి ప్రతిమ గల చిత్రపటాన్ని బహుకరిస్తున్న దృశ్యం

# క్రికెట్ క్రీడలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

- కల్వకుర్తి క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్‌గౌడ్

**కల్వకుర్తి, మే 16 ప్రభాతవార్త:** క్రికెట్ క్రీడలో రాణిస్తే క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కల్వకుర్తి క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్‌గౌడ్ అన్నారు. కల్వకుర్తి మినీ స్టేడియంలో గురువారం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, మహబూబ్‌నగర్ క్రికెట్ అసోసియేషన్ వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న వేసవి క్రికెట్ శిక్షణ శిబిరంలో భాగంగా కల్వకుర్తి-జడ్చర్ల మధ్య అండర్ 16 క్రికెట్ పోటీలను కల్వకుర్తి క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్‌గౌడ్, కార్యదర్శి ముద్దునూరి సుధాకర్, కోచ్ కొత్త నవీన్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రికెట్ క్రీడా ఎంతో ప్రాచుర్యం పొందుతున్న క్రీడా అని, క్రమ శిక్షణ అంకిత భావంతో సాధన చేస్తే గొప్పగా రాణించవచ్చునన్నారు. కల్వకుర్తి, జడ్చర్ల మధ్య నిర్వహించిన పోటీల్లో జడ్చర్ల జట్టు విజయం సాధించడంతో విజేతలను వారు అభినందించారు. కార్యక్రమంలో కల్వకుర్తి ప్రీమియర్ లీగ్ నిర్వాహకులు నాగేష్, జహీర్, సీనియర్ క్రీడాకారులు పప్పు రాజు, షఫీ, అత్తిఫ్‌తో పాటు పలువురు ఉన్నారు.



విజేత జట్టుతో విజయ్‌గౌడ్, సుధాకర్, కోచ్ నవీన్‌లు

# మా కళాశాలల్లో చేర్పించండి

**కల్వకుర్తిరూరల్, మే 16 ప్రభాతవార్త:** ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన అందిస్తున్నామన్నారు. కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు గురువారం గ్రామాల్లో అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సిలార్‌పల్లి గ్రామంలో ఇటీవల 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కలిసి మా కళాశాలల్లో చేర్పించండి... మీ బిడ్డల భవిష్యత్తుకు భరోసా మాది అని సూచిస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ కావాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సదానందంగౌడ్, వేణు, మల్లేష్, శ్రీనివాస్, భీమేష్, రాజేష్, బాల్‌రాజు తదితరులు ఉన్నారు.



విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడుతున్న కళాశాల అధ్యాపక బృందం

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలి

- ఇప్పటికీ మొదలుపెట్టని పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలి
- పాఠశాలలు ప్రారంభం నాటికి అన్ని పనులు పూర్తి కావాలి
- ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలి: జిల్లా కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్, మే16 ప్రభాతవార్త:** అమ్మ ఆదర్శ పాఠశాల్లో చేపట్టాల్సిన కనీస మౌలిక వసతులకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి వెబెక్స్ ద్వారా ఎంపిడిఓలు, ఎంఈఓలు, మండల ప్రత్యేక అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఏపిఎంలు, నోడల్ అధికారులు, కాంప్లెక్స్ స్కూల్ హెడ్‌మాస్టర్‌లతో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులపై మండలాల వారిగా పాఠశాలల్లో చేపట్టిన పనుల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, టాయిలెట్స్, ఎలక్ట్రిసిటి, పెయింటింగ్, మేజర్, మైనర్ మరమ్మతులు, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చేపట్టాల్సిన పనులను త్వరిగతిన పూర్తి చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులు నాణ్యతగా ఉండాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద చేపట్టే పనులు మండలాల వారిగా సమీక్షిస్తూ ఇంకా పనులు మొదలు పెట్టని పాఠశాలల్లో వెంటనే గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల అంచనాల్లో 25 శాతం నిధులు ఎంపిడిఓలకు విడుదల చేసినట్లు ఎంపిడిఓల ద్వారా విఓలకు చేరుతాయని అన్నారు. మండలంలో ఎంపిడిఓలు, ఎంఈఓలు, ఏపిఎంలు, నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేసి పనులు వేగవంతం చేయాలని, పాఠశాలలు ప్రారంభానికి ముందుకు పూర్తి చేయాలని అన్నారు. మండల అధికారులు అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టిన పనులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. పనులకు సంబంధించి మెటీరియల్ ప్రొక్యూర్ చేసుకోవాలని, పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థులకు స్కూల్ యూనిఫాం క్లాత్ 18న వస్తుందని, ఎంఈఓలు మండలంలోగుర్తించిన మహిళా సంఘాల ద్వారా కుట్టించాలని అన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్, డిఆర్‌డిఓ నర్సింహులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

# నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలి

- అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి
- వర్షం దృష్ట్యా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి
- నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 16, ప్రభాతవార్త:** జిల్లాలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన మౌలిక వసతుల నిర్మాణ పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలని నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం పేట కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు సంబంధించిన అభివృద్ధి, నిర్మాణ పనులపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. జూన్ 30లోపు పాఠశాలలో వివిధ నిర్మాణ, అవసరమైన మరమ్మతు పనులను పూర్తి చేస్తే జూన్ మొదటి వారంలో పాఠశాలలకు రంగులు వేయించాల్సి వస్తుందన్నారు. జిల్లాలోని మండలాల వారీగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఎన్ని నిర్మాణ పనులు మంజూరయ్యాయి, ఎన్ని ప్రారంభించారు..ఇంకా ఎన్ని ప్రారంభించాల్సి ఉందని కలెక్టర్ పంచాయతీరాజ్ ఏఈలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ప్రారంభించాల్సి ఉన్న పనులను రెండు రోజుల్లో ప్రారంభించాలని నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మరికల్ మండల కేంద్రంలోని పాఠశాలలను పరిశీలించి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎస్టిమేట్ తయారు చేసి ఇవ్వాలని వెంటనే ఆయా పాఠశాలల్లో నిర్మాణ పనులను పూరినత చేయాలని పీఆర్ డీఈని ఆదేశించారు. 17నుంచి 31వరకు తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. రైతులు ధాన్యం రక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్కెట్లలో టార్పాలిన్‌లను అందుబాటులో ఉంచాలన్నారు.



# పట్టువీడని ఇరుపక్షాలు..మరోసారి చర్చలు విఫలం..!

**ఆత్మకూరు మే 16 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా బీడీ పరిశ్రమ పై ఆధారపడి వేలాది మంది జీవనం కొనసాగిస్తున్న తరుణంలో బీడీ కార్మికులకు కూలి రేట్లు పెంచాలంటూ గత నెల రోజులుగా కొనసాగుతున్న చర్చలు గురువారం రోజు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన అటు యాజమాన్యం ఇటు కార్మిక సంఘాల నేతల మధ్య కొనసాగిన చర్చలు కొలిక్కి రాకపోవడంతో మరోసారి వాయిదా పడ్డాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీడీ పరిశ్రమ పై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు బాగోగుల కోసం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా బీడీ కార్మిక సంఘాలు తమ పోరాటాలను కొనసాగిస్తున్నాయి. ఆ తరుణంలో భాగంగానే ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి బీడీ కార్మికుల వేతనాలు పెంచుకునేందుకు గాను గతంలో ఒప్పందాలు కొనసాగినట్లుగా కార్మిక సంఘం నేతలు అరుణ్ కుమార్ సామేలు, మోష తదితరులు తెలిపారు. కార్మికులకు వేతనాలు పెంచే విషయంలో గత మార్చి నెలలోనే రెండు సంవత్సరాల కాలం పూర్తి కావచ్చినప్పటికి బీడీ యాజమాన్లు మాత్రం కార్మికులకు వేతనాలు పెంచకుండా కార్మికుల శ్రమ దోచుకుంటున్నారని వారు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. అందులో భాగంగానే గత నెలలో జరిగిన చర్చలు విఫలం కావడంతో ప్రస్తుతం ఇదే నెలలో రెండుసార్లు చర్చలు వాయిదా పడడంతో కార్మికులు తీవ్ర నిరాశక్తుల వ్యక్తం చేస్తున్నారు. 350 రూపాయలకు బీడీలకు చెల్లించాలంటూ కార్మిక సంఘాల నేతలు పట్టుబడుతుండగా యాజమాన్లు మాత్రం 20027 రూపాయలకు మించి తాము చెల్లించబోమని బిస్మించుకుని కూర్చోవడంతో మరోసారి చర్చలు ఈ నెల 27కు వాయిదా పడినట్లుగా ప్రగతి శీల బీడీ కార్మిక సంఘం జిల్లా నాయకులు అరుణ్ కుమార్ విలేకరులకు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సింధు హోటల్లో జరిగిన కార్మిక చర్చల్లో యాజమానుల నుంచి సుధాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వజీర్ బాబు, జియా సెట్ తదితరులు పాల్గొనగా కార్మిక సంఘాల నుండి కే.సూర్యం అబ్రహం మోష దాసు , బాలరాజు, సామేలు, తదితరులు పాల్గొన్నారు.



చర్చల్లో పాల్గొన్న కార్మిక యాజమాన్లు ఆయా కార్మిక సంఘాల నాయకులు

## రైతులు రుణమాఫీ కోసం ధరఖాస్తు

**కల్వకుర్తి, మే16 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో అప్పులు తీసుకున్న పట్టణ, చుట్టు ప్రక్కలకు చెందిన రైతులు రుణమాఫీ కోసం ధరఖాస్తు చేసుకోవాలని ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, సీఈఓ వెంకట్‌రెడ్డిలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదవకాన్ని రైతులు ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్, బ్యాంక్ ఖాతా, ఫోన్ నెంబర్స్ లింక్ ఉన్న జిరాక్స్‌లను సహకార సంఘం కార్యాలయంలో రైతులు అందించి రుణమాఫీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, సీఈఓ వెంకట్‌రెడ్డిలు రైతులను కోరారు.

## వాసవిమాతా జన్మదినోత్సవ వేడుకలు

**కల్వకుర్తి, మే 16 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని వాసవీనగర్ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఈ నెల 18న వాసవీ కన్యకాపరమేశ్వరి దేవీ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని దేవాలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ జూలూరి రమేష్‌బాబు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశాఖ శుద్ద దశమి ఈ నెల 18 శనివారం ఉదయం 6 గంటలకు అమ్మవారికి అబిషేకం, గీతా పారాయణం, హనుమాన్ చాలీసా, 8 గంటలకు అమ్మవారికి పల్లకి సేవ, మహిళలచే కుంకుమార్చన, వాసవీ మాత పారాయణం, 11 గంటలకు అమ్మవారికి డోలారోహణ, మధ్యాహ్నం 1 గంటలకు భక్తులకు భోజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జూలూరి రమేష్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని దేవాలయ చైర్మన్ రమేష్‌బాబు, ఆర్యవైశ్య మహాసభ, అనుబంధ సంఘాల వాసవీక్లబ్, వనితాక్లబ్, అవోపా సంఘాల సభ్యులు తెలిపారు.

## పాఠశాల ప్రహరీగోడ ధ్వంసం

**మక్తల్, మే 16 ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీగోడ గుర్తు తెలియని వ్యక్తులు కూలగొట్టారు. వెంటనే ఎంఈఓ వెంకటయ్య ప్రహరీ గోడను సందర్శించి అక్కడున్న సమస్యపై వివరణ తీసుకొని వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. నిబంధనల ప్రకారం గోడకు కూడా ఆనుకుని గోడలు కట్టకూడదు. పట్టణంలో జరుగుతున్న ఈ అక్రమ కట్టడాల విషయంలో కూలిన ఈ పాఠశాల గోడ విషయంలో విద్యార్థులు చాలా నష్టపోతున్నారు. ప్రాంగణం చాలా కష్టపడి తయారు చేసిన ప్రభుత్వ విధానాల్లో మొదటిది మక్తల్ బాలుర ఉన్నత పాఠశాల. కానీ ఇప్పుడు ఆ పాఠశాల ప్రాంగణం కూలగొట్టబడింది. ప్రభుత్వ ఆస్తి ధ్వంసం కాకుండా ఎన్నటికి శాశ్వత పరిష్కారం చూపించి తగు చర్యలు తీసుకోవాలని, ప్రజాసంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, రాజకీయ పార్టీలు తప్పకుండా ప్రభుత్వ ఆస్తులను కాపాడతారని పాఠశాల జిహెచ్ఎం అనిల్‌గౌడ్ కోరారు.

## కల్వర్టు పనులను పరిశీలించిన కౌన్సిలర్

**కొల్లాపూర్, మే 16 ప్రభాతవార్త:** కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డులో వచ్చే వర్షాకాలం దృష్ట్యా అత్యవసర పని నిమిత్తం డ్రైనేజీలు, కల్వర్టు నిర్మాణ పనులను రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం కౌన్సిలర్ బోరెల్లి కరుణ మహేష్ పర్యవేక్షణలో కల్వర్టు పనులను కాంగ్రెస్ నాయకులు బోరెల్లి మహేష్ పనులను పరిశీలించారు. ఇటీవల వర్షాలు పడుతూ ఉండడంతో ప్రజలు ఎలాంటి అసౌకర్యానికిగురి కాకుండా పనులను వేగవంతం చేసి కాలనీలో ఉన్న ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కాంట్రాక్టర్ తాహెర్‌కు సూచించారు. అదే విధంగా పనులను నాణ్యతగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో కోళ్ల శివ, రాము, సాంబ, సునిల్ కాంగ్రెస్ నాయకులు కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## అకాల వర్షానికి గొర్రెలు మృతి

**మక్తల్, మే 16 ప్రభాతవార్త:** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్త గార్లపల్లిలో అకాల వర్షాలకు ఒక్కరోజులోనే పాడురోగం వచ్చి 31 గొర్రెలు మృత్యువాత పడినట్లు గొర్రెల యజమాని గుండు కిష్టప్ప కుటుంబాన్ని ఆదుకోవాలని నియోజకవర్గ బిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు గవినోళ్ల నర్సింహరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే 2014లో ఆర్అండ్‌బి సెంటర్ సంగంబండ రిజర్వాయర్‌లో పూర్తిగా భూములు కోల్పోయిన మాకుఎలాంటి ఆధారం లేకగొర్రెల పెంపకం ద్వారా జీవనం కొనసాగిస్తున్న మాదాసి కురువలను ఆదుకుని దురదృష్టవశాత్తు ఇలా 4 లక్షలకు పైగా నష్టం సంభవించడంతోతీవ్ర మనోవేదనకు గురయ్యారు. మా పరిస్థితిని చూసి ప్రభుత్వం జిల్లా కలెక్టర్ స్పందించి ఆదుకోవాలని కోరారు.

## విద్యుత్ షాక్‌తో రెండు గొర్రెల మృతి

**తెల్కపల్లి, మే 16 ప్రభాతవార్త:** విద్యుత్ షాక్‌తో రెండు గొర్రెలు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గట్టునెల్లికుదురు గ్రామానికి చెందిన గొర్రెల కాపరి బేగిని నాగ మల్లయ్యకి చెందిన గొర్రెలు గురువారం సాయంత్రం పొలం నుండి ఇంటికి వెళుతుండగా ప్రమాదవశాత్తు గ్రామంలో ఉన్న సింగిల్ ఫేస్ బుడ్లకు రెండు గొర్రెలు తాకడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. ప్రభుత్వం, అధికారులు పరిశీలించి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయంచేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో ఇలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## కోదండపురంలో సెంట్రల్ వాటర్ బోర్డ్ అధికారుల పరిశీలన

**ఇటిక్యాల మే 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొదండపురం గ్రామంలో జల అవార్డుల కింద సైంటిస్ట్ యాదయ్య సబ్ డివిజనల్ ఇంజనీర్ నాగార్జున ఆధ్వర్యంలో గ్రామంలో క్షేత్ర స్థాయిలో పనులను పరిశీలించారు. జల అవార్డుల కింద చేపట్టిన పనులు సరిపోదు. సామూహిక ఇంకుడు గుంతలు, వ్యక్తిగత ఇంకుడు గుంతలు, బావులలో పూడిక తీత పనులు నర్సరీ, పల్లె ప్రకృతి వనము కాలువలో పూడిక తీత పనులు, అవెన్యూ ప్లాంటేషన్ వంటి పనులను పరిశీలించారు. గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలిస్తూ గ్రామంలో చేపట్టిన పనులపై స్థానిక ప్రజలతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ పిడి నర్సింగ్ రావు ఎంపీడీఓ మహమ్మద్ అజార్ మోహియుద్దీన్, ఎంపీఓ భాస్కర్ యాదవ్, ఏపీవో శివ జ్యోతి, ఏపిఎం కురుమన్న, స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి రాధిక, తాజా మాజీ సర్పంచ్ సుంకన్న, కృష్ణ, లావణ్య, పురేందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## వ్యవసాయ కుటుంబం నుంచి డాక్టరేట్ దాకా

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే16 ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో వనపర్తి పిజి సెంటర్‌లో మైక్రో బయాలజీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న విజయ్‌కుమార్‌కు గురువారం పాలమూరు విశ్వవిద్యాలయం మైక్రో బయాలజీ విభాగం నుంచి అత్యున్నత డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేశారు. విజయ్‌కుమార్ ప్రాథమిక విద్యను ఊరు కొండపేట మండలంలోని నర్సంపల్లి గ్రామంలో హైస్కూల్ విద్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉరుకొండపేట ఇంటర్మీడియట్ విద్య ఉషోదయ జూనియర్ కళాశాల కల్వకుర్తి, బీఎస్సీ డిగ్రీ డా. బిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జడ్చర్లలో పూర్తిచేసి, ఎమ్మెస్సీ మైక్రో బయాలజీ పాలమూరు విశ్వవిద్యాలయం నుండి పూర్తి చేసి, అధ్యాపక వృత్తిలో 12 సంవత్సరాల అనుభవం గడంచి, తెలంగాణ ప్రభుత్వం నిర్వహించినటువంటి సెట్ ఎగ్జామినేషన్ పాసై, తద్వారా పాలమూరు మైక్రోబయాలజీ విభాగం నందు పిహెచ్‌డి అడ్మిషన్ పొందడం జరిగింది. పాలమూరు విశ్వవిద్యాలయ రిజిస్టర్ డా.డి.మధుసూదన్‌రెడ్డి పర్యవేక్షణలో రెమిడీయేషన్ స్టడీస్ ఆన్ ఫిజికో కెమికల్, మైక్రో బయోలాజిక్ అనాలసిస్ ఆఫ్ వాటర్ ఫర్ రిస్టోరేషన్ ఆఫ్ పెద్ద చెరువు మహబూబ్‌నగర్ అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి పాలమూరు విశ్వ విద్యాలయం నుండి అత్యున్నత డిగ్రీ అయినటువంటి పిహెచ్‌డి పొందాడు. ఈ సందర్భంగా పాలమూరు విశ్వవిద్యాలయఉపకులపతి ప్రొ॥ఎల్బీ లక్ష్మీకాంత్ రాథోడ్, రిజిస్టర్ ప్రొఫెసర్ పిండిపవన్‌కుమార్, కంట్రోల్‌ఆఫ్ ఎగ్జామినేషన్ డా.రాజ్‌కుమార్, సూపర్‌వైజర్ డా.డి.మధుసూదన్‌రెడ్డి అభినం దించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్‌ను తల్లిదండ్రులు, భార్య, అన్న పాండుగౌడ్, నర్సంపల్లి గ్రామం నుండి తొలి విద్యావంతుడు తొలిడాక్టర్ అయినటువంటివిజయ్‌కుమార్‌ను గ్రామపెద్దలు అభినందించారు.

## మగ్గం వర్క్ నేర్చుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలి

-ఏపిఎం శ్రీనివాస్

హుస్నాబాద్,మే16,ప్రభాతవార్త

జాతీయ ఉపాధి హామీ పథకంలో 2018-19 సంవత్సరం నుండి 2022-23వ సంవత్సరాలలో 100 పని దినాలు పూర్తయిన మహిళలకు హుస్నాబాద్‌లో ఉన్నతి మగ్గం వర్క్ ఆధ్వర్యంలో మగ్గం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు ఏపిఎం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిక్షణ ఈనెల 20వ తేదీన ప్రారంభమౌతుందని,ఆసక్తి గల మహిళలు 18వ తేదీన ఉదయం 11గంటల వరకు హుస్నాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సభ్యురాలి ఆధార్ కార్డు,జాబ్‌కార్డు,మూడు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు,విద్యార్హత సర్టిఫికెట్లు,తెల్లరేషన్ కార్డు,బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ కాపీలతో హాజరుకావాలన్నారు.పూర్తి వివరాల కోసం 9963669941 నంబరుకు సంప్రదించాలన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

**హుస్నాబాద్,మే16,ప్రభాతవార్త :** మండలంలోని పందిల్ల గ్రామంలో మహాలింగేశ్వర ఆలయ నిర్మాణం కొరకు వింజపల్లి గ్రామానికి చెందిన చిట్యాల రాజవ్వ కనుకయ్యలు వారి కూతురు బోయినపల్లి పద్మ చేతుల మీదుగా రూ 10వేల 1వంద 16 రూపాయలను గురువారం ఆలయ కమిటి సభ్యులు,ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ తోడేటి రమేష్‌కు అందజేశారు.ఆలయ నిర్మాణం కోసం తమ వంతు సహకారం అందించిన వారి కుటుంబ సభ్యులను రమేష్ అభినందించారు.ఇంకా దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నంగునూర్, మే 16, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పాలమాకులలో సుందు రేణుక అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్‌గౌడ్ ఆర్థిక సాయంతో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అశోక్‌గౌడ్ మృతురాలి కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దండవేణి రాజేందర్, ప్రధాన కార్యదర్శి వర్ధోలు ఐలయ్య, బీసీ సెల్ అధ్యక్షులు వర్ధోల్ సాగర్, నాయకులు గుండెల్లి పర్శరాములు,నరేష్, రియాజ్, కీర్తి, పోచయ్య, బోగి శ్రీను, గీకురు రాజు, వరదలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన గీత కార్మికుడిని ఆదుకోవాలి

-కల్లుగీత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి అరుణ్‌గౌడ్

చేర్యాల,మే 16,ప్రభాతవార్త

చేర్యాల మండలం వీరన్నపేట గ్రామానికి చెందిన బొందుగుల చంద్రశేఖర్ ఆదివారం సాయంత్రం గ్రామ పరిధిలో వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో మోకు జారి కిందపడటంతో అతని వెన్నుపూస,కుడి చేతు విరిగి శరీరం మొత్తం తీవ్ర గాయాలయ్యాయి.నిరుపేద కుటుంబానికి చెందిన తనని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి అరుణ్‌గౌడ్ కోరారు.

## ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన చక్రధర్‌గౌడ్



టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న చక్రధర్‌గౌడ్

సిద్దిపేట రూరల్, మే 16, ప్రభాతవార్త :

హైదారాబాద్ గాంధీ భవన్‌లో గురువారం తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు చక్రధర్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్‌ను శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల పోలింగ్ సరళిపై చర్చించినట్లు తెలిసింది.

## కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శిగా సంపత్



నియామకం పత్రం అందజేస్తున్న దృశ్యం

బెజ్జంకి, మే 16, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన బండి సంపత్‌ను నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్‌లు గురువారం తెలిపారు. ఈ మేరకు బండి సంపత్‌కు నియామకం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బండి సంపత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో పార్టీ మండల కార్యదర్శిగా నియమించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, పార్టీ నాయకులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, ఒగ్గు దామోదర్‌లతో పాటు మండల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీని మరింత పటిష్టం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందేలా చూస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రావుల నరసయ్య, బండి వేణు, టౌన్ అధ్యక్షులు బండిపెల్లి రాజు, చెట్టి రాజు, పులి సంతోష్, జెల్లా ప్రభాకర్, బైర సంతోష్, సూర ం తిరుపతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

-ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వేదశ్రీ



డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దశంకరంపేట, మే16 ప్రభాతవార్త:

డెంగ్యూ ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని పెద్దశంకరంపేట ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ వేదశ్రీ అన్నారు. గురువారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా వ్యాధి నివారణపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యాదయ్య, రమణ, ఆరోగ్య పర్యవేక్షకులు సాయిలు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం : ఏఈ హైమద్ అలీ

**కొల్చారం, మే16 ప్రభాతవార్త:** కొల్చారం మండలంలో నేడు (శుక్రవారం) ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కొల్చారం మండల విద్యుత్ శాఖ ఏఈ హైమద్ అలీ, కొల్చారం లైన్‌మెన్ సురేష్‌లు తెలిపారు. కొడిపల్లిలోని 132/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు కొల్చారం మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరం ఉంటుందని ఏఈ హైమద్ అలీ, లైన్‌మెన్ సురేష్‌లు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

-రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

-ఎమ్మెల్యే సునీతారెడ్డి



నర్సాపూర్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా రాస్తా రోకో కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

నర్సాపూర్ మే, 16. ప్రభాతవార్త :

కాంగ్రెస్‌ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నట్టేట ముంచి మరోసారి మోసం చేసిందని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు.గురువారం నర్సాపూర్‌లో బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సునీతారెడ్డి అధ్వర్యంలోబిఆర్ఎస్ నాయకులతో కలిసి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అంతకు ముందు నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఎమ్మెల్యే సునీతారెడ్డి అధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులతో పాటు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బస్టాండ్ రోడ్డు మీదుగా అంబెద్కర్ చౌరస్తా వరకు చేరుకుంది, ఈ చౌరస్తాలో ధర్నా రాస్తారోకో నిర్వహించి మానవహారంగా ఏర్పడి రాస్తారోకో చేపట్టారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడి నిలిచిపోయాయి,.. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలు ఏఒక్కటి అమలు చేయలేదన్నారు. రైతుబంధు సక్రమంగా అమలు చేయకుండా ఎవ్వరికి రాలేదని అన్నారు.ధాన్యం కొనుగోలు చేయలేక పోగా రైతులు ధాన్యంను రోడ్లపైనే ఉంచుకొని పడిగాపులు కాస్తున్నారన్నారు.ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడంలేదని,అదనంగా రైతులకు 500 బోనస్ ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదని ఆమె ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్, మాజీ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్,బిఆర్ఎస్ నాయకులు సింగాయిపల్లి గోపి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ శేఖర్, శివ్వంపేట రమణగౌడ్, కౌడిపల్లి సారారామాగౌడ్, శివ్వంపేట ఎంపిపి హరికృష్ణ, జడ్పిటీసి బాబ్యనాయక్, నాయకులు పంబళ్ల బిక్షపతి,శశిధర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### గజ్వేల్ మండలంలో..

**గజ్వేల్, మే 16 (ప్రభాతవార్త):** మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు గజ్వేల్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఎదుట మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నేతలు, రైతులతో కలిసి పెద్ద ఎత్తునధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ అబద్దపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని విమర్శించారు. రైతులను ఆర్థికంగా దెబ్బతీస్తూ రైతుల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ ప్రతి క్వింటాలు వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి మాట మార్చిందన్నారు. అంతకు ముందు మార్కెట్ యార్డులో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. ఆయన వెంట గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌.సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, స్థానిక కౌన్సిలర్లు బబ్బూరి రజితగౌడ్, గోపాల్‌రెడ్డి, గంగిశెట్టి రవీందర్, అరుణ భూపాల్‌రెడ్డి, మర్కంటి వరలక్ష్మి కనకయ్య, మద్ది రాజిరెడ్డి, శ్రీనివాస్, నియోజకవర్గ పరిధిలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన నల్లపోచమ్మ 7వారాల జాతర ఉత్సవాలు

-పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

**మనూర్, మే 16, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మండలంలోని బోరంచ గ్రామంలో కొలుకుండి భక్తులచే నిత్యపూజలందుకుంటున్న బోరంచ నల్లపోచమ్మ ఏడు వారాల జాతర ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఆలయ ఇఓ మోహన్‌రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. జాతర ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రంతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంత ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో నిఘా నిర్వహించినట్లు ఎస్ఐ మూడు అంబ్రెయ్య తెలిపారు. ఆలయానికి వచ్చిన భక్తులు పూజారులు శ్రీకాంతస్వామి, సిద్దు స్వామి, నాగస్వామిలు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపిగా నీలం మధు గెలుపొందాలని కాణిపాక శ్రీ వర సిద్ద వినాయకుడికి ప్రత్యేక పూజలు

**కౌడిపల్లి, మే16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో మెదక్ ఎంపిగా ముదిరాజ్ ముద్దు బిడ్డ నీలం మధు ముదిరాజ్ భారీ మెజార్టీతో గెలుపొందాలని జిల్లా యూత్ నాయకులు చంద్రం కృష్ణాగౌడు కావ్య దంపతులు ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రంలో ఎంతో ప్రాముఖ్యత కల్గిన కానిపాకం శ్రీ వర సిద్ద వినాయక ఆలయంలో ప్రత్యే క పూజలు జరిపించినట్లు గురు వారం నాడు ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. కుటుంబ సమేతంగా ఆరుణాచలం ఆలయం లో మొక్కులు తీర్చుకోవడానికి వెళ్లిన తాను భక్తులు కోరిన కోరికలను తీర్చుతూ నిత్యం భక్తుల నిరాజనలతో వెలుగుతున్న శ్రీ వర సిద్ద వినాయక ఆలయంలో నీలం మధు ముదిరాజ్ మెదక్ ఎంపిగా గెలుపు సాధించాలని పూజలు జరిపించానని తెలిపారు. మెదక్ ఎంపి స్థానంకు ప్రత్యేక గుర్తింపు ఉన్న విషయం అందరికి తెలిసిన విషయమే అయ్యినందున ఈ సారి మెదక్ ఎంపిగా బిసి ముద్దు బిడ్డకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చి నీలం మధు ముదిరాజ్‌ను నిలబెట్టినందున తప్పకుండా గెలిచి తీరుతారని ధీమ వ్యక్తం చేశారు. దీనికి తోడు భగవంతుని కృప కూడా ఉండాలనే సంకల్పంతో తాను కానిపాక శ్రీ వరసిద్ది వినాయకుడి ఆలయంలో ప్రత్యే క పూజలు జరిపించి, ఆలయం ఎదుట కల గుండ వద్ద పూజారులతో పూజలు నిర్వ హించి గుండంలో నీళ్లు వదిలినట్లు ఆయన తెలిపారు. మెదక్ ఎంపిగా నీలం మధు ముది రాజ్ గెలిస్తే ఆదిస్టానం తనకు కేంద్రం మంత్రి వర్గ విస్తీర్ణంలో చోటు కల్పించాలని ఆ భగ వంతుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

## నేటి నుంచి క్రైస్తవ జాతర ఉత్సవాలు

-అందంగా ముస్తాబైన మెథడిస్ట్ చర్చి

**జహీరాబాద్, మే 16, ప్రభాతవార్త:** పట్టణంలోని అల్లిపూర్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చి 94వ క్రైస్తవ ఉజ్జీవ సభల జాతర ఉత్సవాలు ఈ నెల 17వ తారీఖున ప్రారంభం కానున్నట్లు జాతర ఉత్సవ కమిటి బాధ్యులు తెలిపారు. 19వ తారీఖు వరకు జరిగే జాతర ఉత్సవాలను పురస్కరించుకుని తొలి రోజైన 17వ తారీఖున జెండాల ఊరేగింపు ఉంటుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాల క్రైస్తవులు ఊరేగింపులో పాల్గొనేందుకు పట్టణానికి చేరుకుంటారన్నారు. 18న దైవ ధాన్యం, మధ్యాహ్నం ఉచిత వైద్య శిబిరం, సాయంత్రం 4 గంటలకు ఆటల పోటీలు, రాత్రి 7 గంటలకు ఆరాధన, రాత్రి 8.30 గంటలకు భజన పోటీలు, బుర్రకథ, రాత్రి 11.30 గంటలకు ఏసు క్రీస్తు జీవిత చరిత్రకు సంబంధించి చలన చిత్ర ప్రదర్శన ఉంటుందన్నారు. 19న దైవ ఆరాధనసందేశం, రోగుల ఆరోగ్యం కొరకు ప్రత్యేక ప్రార్థనలు, ఆయా రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, హెచ్ఆర్సీ ప్రెసిడెంట్ డానియల్, కార్యదర్శి దయానంద్, హెచ్ఆర్సీ ప్రతినిధులు పాల్గొంటారన్నారు. క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు సూచించారు.

## నేటి నుంచి రేవణ సిద్దప్ప జయంతి మహోత్సవం

**ఝరాసంగం, మే 16, ప్రభాతవార్త:** మండలంలోని ఈదులపల్లి గ్రామంలో కొలువున్న శ్రీశ్రీశ్రీ జగద్గురు రేవణ సిద్దేశ్వర స్వామి-చండికాంభ మాత సమేత జయంతి మహోత్సవాలను ఈ నెల 17, 18వ తారీఖులలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి బాధ్యులు పేర్కొన్నారు. 17న ఉదయం 5.30 గంటలకు సుప్రభాత సేవ, 6.30 గంటలకు గ్రామంలోని శ్రీ సిద్దేశ్వర మఠం నుంచి స్వామి వారి పాదుకలను మంగళవాయిద్యాలతో, భజనలు, భక్తి గీతాలను ఆలపిస్తూ మందిరం వరకు ఊరేగింపుగా తీసుకుపోతామన్నారు. ఉదయం 8 గంటలకు గురువులచే ధ్వజారోహణం, శిఖర పూజ, ఉదయం 9 గంటలకు 11 మంది దంపతులచే శ్రీ రేవణ సిద్దేశ్వరస్వామి వారికి ఏకాదశ రుద్రాభిషేకం, అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, ఉదయం 11 గంటలకు 11 మంది దంపతులచే రుద్రస్వాహాకార హోమము, యజ్ఞం, మహామంగళ హారతి, భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణి, మధ్యాహ్నం 3 గంటలకు ముత్తయిదువులచే శ్రీ రేవణ సిద్దేశ్వర స్వామి వారికి దోలారోహణం, సాయంత్రం 5 గంటలకు శ్రీ వీరసోమేశ్వర చండికాంభ సమేత పార్వతి పరమేశ్వరు కళ్యాణం, రాత్రి 8 గంటలకు 2500 జ్యోతులతో అఖండ దీపారాధన, రాత్రి 9 గంటలకు మమాత్ములచే ప్రవచనాలు, రాత్రి 10 గంటలకు సంగీత్ దర్బార్ నిర్వహిస్తామన్నారు. 18వ తారీఖున ఉదయం 6 గంటలకు రుద్రాభిషేకం, లలిత సహస్రనామ పారాయణము, హారుతలు భక్తులకు తీర్థ ప్రసాదాల పంపిణి కార్యక్రమాలు ఉంటాయన్నారు.

## ఉపాధి హామీపై సామాజిక తనిఖీ

**కంది, మే 16, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కందిలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం గ్రామీణ ఉపాధి హామి పథకంలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. డిఆర్‌డిఓ అదనపు పిడి బాలరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ఆవు దుర్మరణం

**రామాయంపేట, మే 16, ప్రభాతవార్త ః** రామాయంపేట మండలంలోని ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన జెల్లా యాదగిరి అనే రైతుకి చెందిన ఆవు నిన్న రాత్రి కురిసిన భారీ వర్షం లో భాగంగా పడ్డ పిడుగు కారణంగా మృతి చెందడం జరిగింది. పేద రైతు అయిన యాదగిరి కుటుంబానికి జీవనోపాధికి ఆధారమైన ఆవుకు ఇలా జరగడం పట్ల గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. ప్రభుత్వం ఆ పేద రైతును ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకొని అవకాశం ఉన్న శక్తిమేరా సహాయం చేయాలని కుటుంబ సభ్యులు ఆవేదనతో కోరుకుంటున్నారు.

## పశువుల మందపై చిరుత దాడి....లేగ దూడ హతం

రామాయంపేట మున్సిపాలిటీ, మే 16, ప్రభాతవార్త ః

ఓ పశువుల పాకపై చిరుత దాడి చేసి ఓ లేక దూడను హతమార్చిన సంఘటన రామాయంపేట మండల పరిధిలోని దంతేపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నకీర్తి భూదవ్వ తన పవువులను రోజుమాదిగానే పాకలో కట్టేసి ఇంటికి వెళ్లింది. గురువారం ఉదయం వచ్చి చూసేసరికి చిరుత దాడి చేసి దూడను హతమార్చినట్లుగా గుర్తించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారులకు తెలుపగా బీట్ ఆఫీసర్ అర్జున్ ఘటనా స్థలానికి చేరుకొని వివారలు సేకరించారు. చిరుత దాడితో గ్రామంలో ప్రజలు, రైతులు భయాందోళనకు గురయ్యారు. చిరుతను పట్టుకోవాలని అధికారులకు విన్నవించారు. ఆర్థిక సహాయం అందజేయాలని అటవీ శాఖ అధికారులను బాధితురాలు భూదవ్వ కోరారు.

## బిఆర్ఎస్ కార్యకర్త అంతక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

రాయపోల్ మే16 ప్రభాతవార్త

రాయపోల్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బ్యాగరి శివకుమార్(23) బుధవారం సాయంత్రం గుండెపోటుతోమృతి చెందాడు. విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 20 వేలరూపాయల ఆర్థిక సహాయం అందజేసి అంతక్రియల్లో పాల్గొన్నారు.అలాగే శివ కుమార్ ది నిరుపేద కుటుంభం కావడంతోకాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్‌రెడ్డి 5 వేల రూపాయలు,శివ కుమార్‌తో చదువుకున్న స్నేహితులు 25 వేల రూపాయలు, రాయపోల్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు 12 వేలు అదే విధంగా రాయ పోల్ మండల నాయకులు తదితరులు అంతక్రియల కోసం సహాయం అందజేశారు.

### పిల్లలకు మంచి బోజనాన్ని అందించాలి : మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

**నర్సాపూర్ మే, 16. ప్రభాతవార్త :** అంగన్‌వాడి కేంద్రానికి వచ్చె పిల్లలకు మంచి బోజనాన్నిఅందించాలని మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ అన్నారు.గురువారం నర్సాపూర్‌మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డులో గల అంగన్‌వాడి కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ అంగన్‌వాడి కంద్రంలో నెలకొన్న సమస్యలను అంగన్‌వాడి టీచర్ అన్నపూర్ణను అడిగి తెలుసుకున్నారు.ఇతర సమస్యలు తాగునీటికి ఇబ్బందులు ఉన్నాయాఅనిఆయన అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్యలుంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తెలిపారు. ఈకార్యనరకమంలో వార్డు కౌన్సిలర్ఎరుకలి యాదగిరి, నాయకుల రమేశ్‌గౌడ్, కొండికుమార్, నాగభూషణం, దుర్గేశ్ తో పాటు అంగన్‌వాడి టీచర్ అన్నపూర్ణ, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### మల్లికార్జున స్వామి ఆలయ హుండీ అదాయం రూ.1,16,51,672

**కొమురవెల్లి, మే 16, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి అలయ 46 రోజుల హుండీ అదాయాన్ని గురువారం లెక్కించారు. 46 రోజుల మల్లన్న హుండీ ఆదాయం రూ. 1,16,51,672 వచ్చింది. విదేశీ కరెన్సీ 18 నోట్లు, మిశ్రమ బంగారం 70 గ్రాములు, వెండి ఒక కేజీ, బియ్యం 23 క్వింటాళ్లు వచ్చినట్లు అలయ అధికారులు తెలిపారు.హుండీ లెక్కింపులో అలయ ఈవో బాలాజీ, జిల్లా దేవాదాయ ఇన్స్‌పెక్టర్ వి.రంగారావు, ఎస్ఐ నాగరాజు, అలయ ఏఈవోలు బుద్ది శ్రీనివాస్, గంగ శ్రీనివాస్, అలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలపై మొసలి కన్నీరు కారుస్తున్న బిఆర్ఎస్

-యువజన కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కృపానందం

**గజ్వేల్, మే 16 (ప్రభాతవార్త):** తెలంగాణ రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ నాయకులు దొంగ దీక్షలు చేస్తున్నారని యువజన కాంగ్రెస్ గజ్వేల్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నె కృపానందం విమర్శించారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతుల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు బేడీలు వేసి అరెస్టు చేసి లాఠీలతో కొట్టించారని అన్నారు. రైతులను బిఆర్ఎస్ ప్రభుత్వంలో హరిగోస పెట్టారని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని, ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొట్టడం మానుకోవాలని హెచ్చరించారు. రైతుల బాధ తెలిసిన ముఖ్యమంత్రి రైతుల గురించి కార్పోరేషన్ ఏర్పాటు చేశారని, ఎన్నికల కోడ్ ఉండడం వల్ల పంట కొనుగోళ్లలో జాప్యం ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు.

## సరస్వతి విద్యామందిర్ పాఠశాలకు విరాళం

**గజ్వేల్, మే 16 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని సరస్వతి విద్యామందిర్ పాఠశాలలో ప్రజ్ఞాపూర్‌కు చెందిన కొల్లూరి శ్యాంప్రసాద్ కుమారుడు గౌతమ్‌కృష్ణ విద్యాభ్యాసం చేస్తున్నాడు. గురువారం గౌతమ్‌కృష్ణ పుట్టిన రోజు సందర్భంగా అతని తండ్రి శ్యాంప్రసాద్ రూ.10,116 రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా సరస్వతి శిశుమందిర్ పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు డాక్టర్ ఆకుల నరేష్‌బాబు మాట్లాడుతూ మన దేశం ధార్మిక చింతనకు, సేవా నిరతికి నిలయమని, ఎందరో త్యాగధనుల పుట్టినిల్లు అని, శ్యాంప్రసాద్ అదే కోవకు చెందిన వ్యక్తి అని, తాను ఆపన్న హస్తం సేవా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పాఠశాలకు విరాళం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి గజ్వేల్ బ్రాంచి మేనేజర్ ప్రవీణ్, డిఓ రమేష్, రంగాచారి, లక్ష్మిప్రసన్న, కుమారస్వామి, సాయిబాబా, అరవింద్ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులపై దాడి సరికాదు

**చిన్నశంకరంపేట,మే16,ప్రభాతవార్త:** ఉపాధ్యాయులపై దాడి చేయడం సరికాదని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య అన్నారు. గురువారం నాడు చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులపై దాడి చేయించిన ఆర్డీవోపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల నిర్వహణలో ఉపాధ్యాయులు కీలకంగా వ్యవహరించారని, అలాంటి ఉపాధ్యాయులకు జిల్లాకు ఒకలాగా నారాయణఖేడ్ ఉపాధ్యాయులకు మాత్రం వేరే లాగా ఇవ్వడంపై ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేస్తే వారిపై ఆర్డీవో పోలిసుల చేత లాఠి చార్జి చేయించడం సరికాదన్నారు. ఆర్డీవోను వెంటనే విధుల నుంచి తొలగించి, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు రాజగోపాల్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి రాజు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శివప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

## బిజెపి గెలుపు ఖాయం

**చిన్నశంకరంపేట,మే16,ప్రభాతవార్త:** పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయం అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అన్నారు. గురువారం నాడు బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ సరళిని బట్టి చూస్తే బిజెపి పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అని అన్నారు. బిజెపి అభ్యర్థి గెలుపుకోసం పనిచేసనిన ప్రతి కార్యకర్తకు పేరు పేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేష్ గౌడ్, రాచర్ల అశోక్, నరేందర్‌రెడ్డి, దశరథం, మూర్తి పెద్దులు దర్జి శంకర్, మూర్తి శంకర్, కర్రోళ్ల స్వామి, మంజుల, శేఖర్‌గౌడ్, నవీన్ యాదవ్, రవీందర్, పరశురాం, బాబు తదితరులు పాల్గొన్నారు.

## 8 గంటలకే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

-జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**కంది, మే 16, ప్రభాతవార్త:** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉదయం 8 గంటలకే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. ఉదయం 8 గంటలకే కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అవుతాయన్న విషయాన్ని విషయాన్ని రైతులకు తెలిసేలా ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. గురువారం కందిలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ఇంద్రకరణ్‌లో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి మాట్లాడుతూ వాతావరణ మార్పులకు అనుగుణంగా ఉదయమే కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోలు చేయడం ప్రారంభించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యంను వెంటనే రైస్ మిల్లులకు పంపాలన్నారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యంను పరిశీలించి తడిసిన ధాన్యంను రైతులకు రైస్ మిల్లులకు తరలించే విధంగా అధికారులు ఆదేశాలు జారీ చేయాలన్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు సూచనలు చేశారు. గన్నీ బ్యాగ్ల సమస్య ఉంటే అధికారుల దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణఖేడ్, మే 16 ప్రభాతవార్త:** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ సంగారెడ్డి జిల్లా కింద ప్రభుత్వం కార్పోరేట్ పాఠశాలల్లో చదువుకునేందుకు ప్రవేశపెట్టిన ఎస్సీ కులాల వారికి బెస్ట్ అవైలబుల్ కింద ఒకటవ, ఐదవ తరగతిలో చదువుకునేందుకు విద్యార్థిని విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు షెడ్యుల్డు కులాల అభివృద్ధి శాఖ, సంగారెడ్డి జిల్లా ఒక ప్రకటనలో తెలిపింది. 2024-2025 విద్యా సంవత్సరంలో ఒకటి, ఐదవ తరగతిలో చదువుకునేందుకు ప్రకటన వెలువడిందన్నారు. జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఆసక్తి గల వారు ఐదవ తరగతి లో ప్రవేశం కొరకు 4వ తరగతి పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు అర్హులు. విద్యార్థిని విద్యార్థులు ఆదార్ కార్డు, మీసేవ ద్వారా పొందిన కుల, ఆదాయ సర్టిఫికెట్లతో ఈ నెల 18వ తేది నుంచి వచ్చే నెల 7.6.2024 వరకు సంగారెడ్డి షెడ్యుల్డా కూలల కార్యాలయంలో పూర్తి చేసిన దరఖాస్తులు సమర్పించవచ్చాన్నారు.ఇందులో ఎంకికైన వారికి పదవ తరగతి వరకు ఉచితంగా ప్రభుత్వమే విద్యనందిస్తుందన్నారు. మిగతా వివరాలకు సంగారెడ్డి ఎస్సీ కులాల అభివృద్ధి కార్యాలయంలో మరియు నారాయణఖేడ్‌లోని నియోప్రగతి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ కె.ప్రకాష్ సెల్‌నెం. 738 2174758, 9666953935తో తెలుసుకోవచ్చు.

## దుష్ప్రచారం చేయడం తగదు : కాంగ్రెస్ నాయకులు

**నారాయణఖేడ్ టౌన్, మే 16, ప్రభాతవార్త:** ఇటీవల ముగిసిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ కుమార్ శెట్కార్‌కు మద్దతుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రచారం చేయలేదని కొందరు ప్రచారం చేయడం తగదని నారాయణఖేడ్ పురపాలిక చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాహెర్ అలీ, పట్టణ అధ్యక్షులు సాయిలు పాటేల్‌లు తెలిపారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సురేశ్ శెట్కార్ తనయుడు రాకేశ్ శెట్కార్ కలిసి ఎమ్మెల్యే సంజీవరెడ్డి, సురేశ్ శెట్కార్ సోదరుడు నగేశ్ శెట్కార్‌తో కలిసి ఎమ్మెల్యే సోదరుడు చంద్రశేఖర్‌రెడ్డిలు ఇరువురి కుటుంబాల సభ్యులు ముమ్మరంగా ప్రచారం చేశారని గుర్తు చేశారు. ఎంపిగా సురేశ్‌కుమార్ శెట్కార్ పార్లమెంట్ తలుపులు తట్టడం ఖాయం అయిన పోలింగ్ సరళిని బట్టి తెలుసుకున్న కొందరు ఇద్దరి మధ్య గ్యాప్ తెచ్చి భవిష్యత్తులో రాజకీయంగా లబ్దిపొందేందుకు కుట్రలో భాగమే దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో నాయకులు కిషన్ రాథోడ్, దిలార్యాన్ తదితరులు ఉన్నారు.

## నేడు మూడు మండలాలలో విద్యుత్తు సరఫరా నిలిపివేత

కౌడిపల్లి, మే 16, ప్రభాతవార్త:

కౌడిపల్లి 132 కెవి సబ్‌స్టేషన్‌లో ట్రాన్‌పార్మార్ల సాంకేతిక మరమ్మత్తుల కారుణంగా కౌడిపల్లి, చిలిపిచెడ్, కోల్చారం మూడు మండలాలలో ఉదయం 7 గంటల నుండి మధ్యహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో నిలిపివేయడం జరుగుతుందని ఎఈ కోటేశ్వర్ రావు గురు వారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. కౌడిపల్లి 132 కెవి సబ్ స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మార్‌లో ఏర్పాడిన అంతారయంను శుక్రవారం నాడు ఉదయం మరమ్మత్తులు చేపడుతున్న దరిమిల మూడు మండలాల ప్రజలు తప్పుగా భావించ తమకు సహాకరించాలని ఏఈ కోరారు. తిరిగి మధ్య హ్నాం 2 గంటల తర్వాత నుండి యాధవిధిగా విద్యుత్తు సరఫరా చేయడం జరుగుతుందని ఏఈ విజ్ఞప్తి చేశారు,

## గంగోజిపేట్‌లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**చౌటకూరు, మే 16, ప్రభాతవార్త:** మండలంలోని గంగోజీపేట్‌లో మొండెద్దుల సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ సిడిసి చైర్మన్ సుభాస్‌రెడ్డి, నటరాజరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలు టాస్ వేసి టోర్నిని ఆరంభించారు. 30 జట్లు (ఉమ్మడి పుల్కల్ మండలంతో పాటు సంగారెడ్డి జిల్లాలోని ఆయా గ్రామాల టీంలు)పాల్గొనే టౌర్నమెంట్‌లో క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆటలు ఆడుకోవాలని వారు సూచించారు. టౌర్నమెంట్‌లో భాగంగా మొదటి రోజైన గురువారం శివంపేట, పోసంపల్లి జట్లు తలపడ్డాయని ఆర్గనైజర్ అశోక్ నిసార్, అదనాన్ శ్రీకాంత్‌లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అశోక్ మున్నూర్, ప్రసాద్, భాషయ్య, ప్రకాష్, అక్బర్, శ్రవణ్, గొంగయ్య, కృష్ణ, షాకీర్ పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్ టౌన్, మే 16, ప్రభాతవార్త:** తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరో మారు మోసం చేస్తోందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పిలుపు మేరకు నారాయణఖేడ్‌లో రైతులతో కలిసి రైతన్నల దర్న నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే రైతులకు 5వందల రూపాయల బోనస్ ఇస్తామని ఎన్నికల సందర్భంగా చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికలు ముగియగానే మాటను దాటవేసేలా వంకలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు వెంటనే 5వందల రూపాయల బోనస్‌ను చెల్లించాలని, రైతులకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు నరసింహారెడ్డి, విజయ రామరాజు, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, ఎంపిపి అధ్యక్షులు ప్రభాకర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సత్యపాల్‌రెడ్డి, మాజీ ఆత్మకమిటి చైర్మన్ దిలీప్, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బషీద్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, గ్రామాల బిఆర్ఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడే...



అల్లాదుర్గం బస్టాప్ ఆవరణలో బురద మయంగా మారిన రోడ్డు దృశ్యం



బస్టాండు నుంచి గ్రామంలోకి వెళ్లే బిటి రోడ్డుపై నీరు నిల్చున్న దృశ్యం

అల్లాదుర్గం, మే 16, ప్రభాతవార్త: మండల కేంద్రమైన అల్లాదుర్గం బస్టాప్ ఆవరణ చినుకు పడితే చిత్తడిగా మారిపోతుండటంతో ప్రయాణీకులు పాట్లు పడుతున్నారు. బస్టాపు ఆవరణలకు వచ్చే ప్రధాన రహదారి గోతుల మయం కావడంతో చినుకు పడితే రోడ్డంతా నీటితో నిండుకుని కాలినడకన వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. గురువారం కురిసిన చిన్న పాటి వర్షానికి రోడ్డంత చిత్తడిగా మారడంతో ప్రజలు అధికారుల తీరుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండు పరిస్థితి ఎలాగుంటే బస్సు దిగి గ్రామంలోకి వెళ్లే బిటి రోడ్డు పరిస్థితి మరి దారుణంగా తయారయిందని చెప్పవచ్చు. రోడ్డుపై గోతుల పడటంతో ఎక్కడ కాలు పెట్టాలో, ఎక్కడి నంచి వాహనం తోలాలో తెలియక ప్రజలు, వాహనాల చోదకులు పడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సంబంధిత అధికారులు, పాలకులు వెంటనే స్పందించి గోతుల మయంగా మారిన రోడ్డును బాగు చేయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బిసి డిక్లరేషన్‌ను అమలు చేయాలి

**న్యాల్‌కల్, మే 16, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రకటించిన కామారెడ్డి బిసి డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని తెలంగాణ బిసి సంక్షేమ సమితి విద్యార్థి విభాగం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు మారుతి డిమాండ్ చేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేశారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుంటే ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని మారుతి హెచ్చరించారు.